# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 271 | ఆదివారం | 23 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in


## బతికిన బతుకమ్మ కుంట

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చెరువులు కుంటల సంరక్షణ పునరుద్ధరణలో.. హైడ్రా మరో విజయం సాధించింది. బఫర్ జోన్లలో నాళాలపైన అక్రమ నిర్మాణాలను కూల్చి వేయడంతో పాటు చెరువులను పునరుద్ధరించే పనులు నిర్వహిస్తున్న హైడ్రా.. అంబర్ పేట్ బతుకమ్మ కుంటలో తవ్వకాలు చేపట్టింది. మోకాల లోతు తవ్వగానే బతుకమ్మ కుంటలో నీళ్లు వచ్చాయి. దీంతో బతుకమ్మకుంట బ్రతికే ఉందంటూ స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రేవంత్ సర్కారు ఏర్పాటు చేసిన హైడ్రా పుణ్యమా అంటూ అంబర్ పేట్‌లోని బతుకమ్మకుంట బయటపడింది. కబ్జా చెర వీడడంతో దీని అభివృద్ధి పైన హైడ్రా దృష్టి పెట్టింది. ఇళ్లను కూల్చకుండా కుంటపైనే దృష్టిపెట్టింది. ఆ తర్వాత చెత్త, మొక్కల్ని తొలగించిన అధికారులు తాజాగా.. ■ మిగతా 6లో..



# కులగణనపై కుట్ర

- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయి..
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హామీ
- కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే : సీఎం
- బీసీ కులగణన చేశామని : సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కులగణన ప్రక్రియ నిర్వీర్యం చేసేలా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్ర పన్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేశారు. కులగణనపై కోర్టుల్లో కేసులు వేసే ప్రమాదం ఉందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని ఏఐసీసీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మాటిచ్చారని తెలిపారు. బలహీన వర్గాలు ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని చెప్పారు. మా నాయకుడు ఇచ్చిన మాటను నిలబెట్టాలని బీసీ కులగణన చేశామని తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఒక్క రోజులో సర్వే చేసి కాకి లెక్కలు చెప్పారని అన్నారు. ఆ వివరాలు బయటకు చెప్పకుండా దాచి పెట్టుకున్నారన్నారు. రాజకీయాలకు ఆ వివరాలను కేసీఆర్ వినియోగించు కున్నారని.. కానీ తాము అలా చేయలేదని చెప్పారు. ప్లానింగ్ విభాగాన్ని నోడల్ ఏజెన్సీగా పెట్టుకుని సర్వే చేశామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ చేసిన సమగ్ర సర్వే తప్పుడు సర్వే అని ఆరోపించారు. ఎస్సీల్లో 56కులాలు ఉంటే 86కులాలుగా సమగ్ర కుటుంబ సర్వేలో చూపించారని మండిపడ్డారు. తాము చేసిన సర్వేను కొందరు తప్పుపడుతున్నారని... ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని అడిగారు. వారికి ఆ అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా సర్వే చేశామన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బీసీ అని చెప్పుకుంటారని.. .2011లో కాంగ్రెస్ చేసిన బీసీ సర్వే లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు ప్రేమ ఉంటే ఆ లెక్కలు బయట పెట్టాలని కోరారు. బీసీలకు వాటా ఇవ్వాల్సి వస్తుందని ఆ సర్వే వివరాలు బయట పెట్టడం లేదని ధ్వజమెత్తారు. ప్రతీ రాష్ట్రంలో ఈ డిమాండ్ వస్తే దేశం మొత్తం చేయాల్సి వస్తుందని అన్నారు. బీసీల లెక్క తేలితే బీజేపీలో అధికారం చెలాయించే ఒకటి రెండు సామాజిక వర్గాలకు ఇబ్బంది అవుతుందని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఇప్పటి వరకు వారి వివరాలు ఎందుకు నమోదు చేసుకోలేదని ప్రశ్నించారు. 50శాతం ఉన్న ప్రజలు, అర శాతం ఉన్న వాళ్లను ప్రశ్నిస్తారని వాళ్లకు భయపట్టుకుందని.. ■ మిగతా 6లో..



## బీసీల భవిష్యత్ అంధకారమే

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు.ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టు..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



రేవంత్ రెడ్డి ఇప్పటికైనా రంకెలు వేయడం మానేసి దమ్ముంటే కాంగ్రెస్ పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే మా సవాల్‌ను స్వీకరించాలని కేటీఆర్ అన్నారు. నాలుగు కోట్ల ప్రజల ముందు.. అసెంబ్లీ సమావేశాల్లోనే నీ బట్టలు విప్పుతాం.. మేం చెప్పినవి తప్పని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కూడా పూర్తిగా ఆరు గ్యారెంటీలు అమలు చేసిన దగ్గరే పోటీ చేయాలి అనవచ్చు. పూర్తిస్థాయి రుణ మాఫీ అయిన దగ్గర.. రైతుబంధు వచ్చిన దగ్గర ఆడబిడ్డలకు 2500 వచ్చిన దగ్గర పెంచిన పెన్షన్లు ఇస్తున్న దగ్గర మాత్రమే కాంగ్రెస్ పోటీ చేయాలి. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తా అన్న దగ్గర ముఖ్యమంత్రి ఓట్లు అడగాలి. ఇప్పటికే స్టార్టర్లు, మీటర్లు, డోర్లు ఎత్తుకపోతు న్నరు. రేపు రేపు ఆడబిడ్డల పుస్తెలతాడు కూడా రేవంత్ రెడ్డి ఎత్తుకపోతడు అని కేటీఆర్.. ■ మిగతా 6లో..

## రసవత్తరంగా పొట్టేళ్ల పోరు..

**జోగులాంబ గద్వాల జిల్లా, తెలంగాణముచ్చట్లు :**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజలో పొట్టేళ్ల పొట్లాట పోరు పోటా.. పోటీగా సాగింది. పట్టణంలోని తిక్క వీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన అంతర్రాష్ట్ర పొట్టేళ్ల పొట్లాట పోటీలు నిర్వహించారు. పొట్టేళ్లతో సాగిన పోరు చూపరులను ఎంతగానో ఆకటుకుంది. పొట్టేళ్లు ఒకదానికొకటి తలపడుతుండగా చూసేందుకు ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలొచ్చారు. పోటీలను ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలలో భాగంగా పొట్టేళ్ల పొట్లాట పోటీలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. నడిగడ్డలోని అయిజ తిక్కవీరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పొట్టేళ్ల పోరుకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ పోటీలకు



తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల నుంచి 20 పొట్టేళ్లు తరలొచ్చాయి... ■ మిగతా 6లో..



## హైడ్రాకు మరిన్ని పవర్ పోలీస్ స్టేషన్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు**

హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్టు చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది.మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే.. ■ మిగతా 6లో..

## ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర భారీ ప్రమాదం





**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధాని ఆరా తీశారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ తెలిపారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ప్రధాని మోదీకి సీఎం రేవంత్ వివరించారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్డీఆర్ఎఫ్ టీంను పంపిస్తామని సీఎంకు ప్రధాని మోదీ చెప్పారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. కాగా.. శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్ దగ్గర భారీ ప్రమాదం జరిగింది. దోమలపెంట దగ్గర 3 మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ దగ్గర ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పనులను ప్రారంభించింది. నాలుగు రోజుల క్రితం ఈ పనులు మొదలయ్యాయి. శనివారం ఉదయం సమయంలో పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. టన్నెల్ పైభాగంలో మూడు మీటర్ల మేర పడిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలైనట్లు సమాచారం. వీరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అధికారులు ఘటనాస్థలికి వెళ్లి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఎడమగట్టు కాలువ టన్నెల్ ద్వారా నల్గొండ జిల్లాకు సాగు, తాగు నీరు ఇవ్వడానికి ఈ ప్రాజెక్టు చేపట్టారు.



## రేవంత్ చేతగాని తనానికి నిదర్శనం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు.మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు.ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు.. ■ మిగతా 6లో..

# బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్




**మహబూబ్‌నగర్, తెలంగాణ ముచ్చట్లు :**
పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఫైర్ అయ్యారు. పాలమూరు ప్రగతిపై పచ్చి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా జలాలను ఏపీ యథేచ్ఛగా తరలించుకపోతుంటే ఆపడం చేతగాక? బీఆర్ఎస్ మీద రంకెలేయడమేంటని ప్రశ్నించారు.టీడీపీ, కాంగ్రెస్ పాలమూరుకు తీరని ద్రోహం చేసింది రేవంత్ రెడ్డి. ఇదిచరిత్ర చెపుతున్న సత్యం. పాలమూరును దత్తత తీసుకున్న అని చెబుతూనే పడావు పెట్టిండు నీ గురువు చంద్రబాబు. పాల మూరు ప్రాజెక్టులను పెండింగ్ ప్రాజెక్టులుగా మార్చి? పాలమూరు ప్రజల బతుకుల్లో నిప్పులు పోసింది కాంగ్రెస్. పాలమూరును ఎండబెట్టిన పాపం కాంగ్రెస్, టీడీపీలదే. ఆ 2 పార్టీల్లో ఉన్న రేవంత్ రెడ్డికి ఆ రెండు పాపాల్లో వాటా ఉంది. నువ్వు వక్రీకరించి నంత మాత్రాన చరిత్ర మారు తుందా? నీ వక్రబుద్ధి ప్రజలకు తెలియ కుండా పోతుందా..?" అని హరీశ్ రావు ప్రశ్నించారు. "పోతిరెడ్డిపాడు నీళ్లు తరలిస్తుం టే హారతులు ఇచ్చి.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఊడిగం చేసింది కాంగ్రెస్ నేతలే. అలాంటి చరిత్ర మరిచి రేవంత్ మాట్లాడటం గురివింద సామెత ను గుర్తు చేస్తోంది.
చంద్రబాబుకు ఊడిగం చేసినా మోదీకి భయపడి బడే భాయ్ అన్నా అది రేవంత్ రెడ్డికే సాధ్యం. రేవంత్ కు నీటి విలువ తెలియదు. నోటి విలువ తెలియదు. తెలిసింది ఒక్క అవినీతి నోట్ల విలువ మాత్రమే. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతలకు అడ్డుపడుతూ కేసులు వేయించిన వ్యక్తివి నువ్వే" అని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్ అధికారం లోకి రాకుంటే పాలమూరు ఎత్తిపోతల పూర్తి చేసి నారాయణపేట కొడంగల్ రైతుల కాళ్లు కడిగేవాళ్లమని హరీశ్ రావు అన్నారు. వలసలకు, ఆకలి చావులకు నిలయంగా మారిన పాలమూరు తలరాతను మార్చింది కేసీఆర్ అని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చారని గుర్తు చేశారు."పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో దాదాపు 12 లక్షల ఎకరాల ఆయకట్టుకు పాలమూరులో నీళ్లు అందించిన ఘనత మాది. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తికాగానే మరో ఏడు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఒక్క ఎకరానికి నీళ్లు ఇవ్వని నువ్వు కేసీఆర్ మీద రంకెలేస్తావా..? సూర్యుడి మీద ఉమ్మేసినట్టే. 14 నెలల్లో ఒక్క చెక్ డాం కూడా కట్టని ముఖ్యమంత్రివి నువ్వు కేసీఆర్ గురించి మాట్లాడుతావా..? నీ 14 నెలల పాలన మీద చర్చకు నేను సిద్ధం. నీ సవాలును స్వీకరిస్తున్నా. ఏ రోజు చర్చ చేద్దాము, ఎక్కడ చర్చ చేద్దామో నువ్వే చెప్పు. నువ్వు చెప్పిన చోటికి, చెప్పిన సమయానికి వస్తా. నీ కొడంగల్ నియోజకవర్గమైన సరే, చివరకు నీ ఇంట్లో అయినా సరే తప్పకుండా వస్తా" అంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణా నికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని విమర్శించారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. "10 ఏళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు.. 12 ఏళ్ల నుంచి మోడీ ప్రధానిగా ఉన్నారు. 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే సీఎం నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం" అంటూ సవాల్ విసిరారు.

# మళ్లా తెలంగాణ సెంటిమెంట్...




**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
రాజకీయాల్లో నేతల ప్రతీ మాటకు ఓ లెక్క ఉంటుంది. కొద్ది మంది తమ మాటల ద్వారా ప్రజల్ని తమ వైపు తిప్పుకుంటారు. మరి కొద్ది మంది నేతలు తమ మాటల ద్వారా ప్రత్యర్థి నేతలను, పార్టీలను ఢిపెన్స్‌లోకి నెడతారు. మరి కొద్ది మంది నేతలు మాట జారి వివాదస్పదమై సెల్ఫ్ డిఫెన్స్‌లోకి జారుకుంటారు. అలాంటి వ్యాఖ్యలతో పార్టీకి, ప్రజలకు ఓ సంకేతాన్ని పంపుతారు ఇంకొందరు. ఇదంతా ఎందుకంటే రాజకీయ నేతలకు ప్రధాన ఆయుధం వారి మాటలే. బుధవారం తెలంగాణ భవన్‌లో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయమయ్యాయి. ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని కేసీఆర్ వాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కాకతాళీ యంగా చేసినవి కాదన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. చాలా ఆచితూచి ప్రయోగించిన పాత అస్త్రంగా కేసీఆర్ రాజకీయాలన్ని దగ్గరి నుంచి చూస్తోన్న విశ్లేషకులు చెబుతున్నారు. విస్తృత స్థాయి సమావేశంలో కేసీఆర్ చంద్రబాబు పాలన నాటి రోజులను గుర్తు చేశారు. కరెంటు కోతలు, కరెంటు ఛార్జీల పెంపు, ఉద్యమం నాటి పరిస్థితులను చెప్పే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే తాను తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకోవాల్సి వచ్చింది, కనీసం తన పార్టీకి కార్యాలయం దొరకనీయకుండా చంద్రబాబు చేశారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జల దృశ్యంలో తన ఇంటినే కార్యాలయంగా ఇస్తే దాన్ని చంద్రబాబు కూల్చివేశారని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యల ద్వారా తెలంగాణ ప్రాంతానికి చంద్రబాబు ప్రధాన శత్రువు అని చెప్పే ప్రయత్నం చేశారు కేసీఆర్. చంద్రబాబు అడుగుపెడితే అవే పరిస్థితులు పునరావృతం అవుతాయని హెచ్చరికను పార్టీ శ్రేణులకు, ప్రజలకు పంపే ప్రయత్నం చేశారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన తొలి శాసన సభ ఎన్నికల్లోను కేసీఆర్ ప్రధాన ప్రచారాస్త్రం చంద్రబాబే. తెలంగాణను అడ్డుకున్న వ్యక్తిగా చంద్రబాబును ఆ ఎన్నికల్లో కేసీఆర్ చిత్రీక రించారు. తెలంగాణను అడ్డుకు నేందుకు టీడీపీ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి న చంద్రబాబు తిరిగి తెలంగాణ రాజకీ యాల్లోకి ఎలా రానిద్దామంటూ ప్రతీ సభలో కేసీఆర్ ప్రజలను ప్రశ్నించారు. ఈ ప్రచారం ప్రజల్లోనీ తీవ్ర చర్చ రెకెత్తించింది. కేసీఆర్ ఎత్తుగడ ఫలించింది. ఆ ఎన్నికల్లో గులాబీ పార్టీ మెజార్టీ స్థానాలు గెల్చుకోని అధికారం లోకి వచ్చింది. 2018లో కూడా చంద్రబా బును టార్గెట్ చేస్తూ ప్రచారం చేశారు. ఆయ న టార్గెట్‌గానే కేసీఆర్ ప్రతి సభలో విమ ర్శలు చేశారు. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని తెలంగాణపై పెత్తనం చేయడానికి వస్తున్నా రని తీవ్ర స్థాయిలో సెంటిమెంట్ రగిల్చారు. అప్పుడు కూడా చంద్రాస్త్రంతోనే కేసీఆర్ పవర్‌లోకి వచ్చారు. అధికారం కోల్పోయి ఏడాదిన్నర అవుతున్న టైంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం వేదికగా కేసీఆర్ చంద్రబాబు అస్త్రాన్ని బయటకు తీశారు. తిరిగి ఎన్డీఏ పేరుతో చంద్రబాబు తెలంగాణలో రాజకీయాలు చేయనున్నారని ఇది తెలంగాణ ప్రాంతానికి నష్టం చేస్తోందని చెప్పేందుకు కేసీఆర్ విమర్శలు చేశారు. ఓవైపు చంద్రబాబు ఏపీ సీఎంగా ఉంటూ, తెలంగాణలో రాజకీయాల్లో కూడా అడుగుపె డితే తెలంగాణాకు అన్యాయం, ఏపీకి లాభం జరుగుతుందన్న లాజిక్‌ను వాడే ప్రయత్నం చేస్తున్నారు కేసీఆర్.ఎన్డీఏలో చక్రం తిప్పే పరిస్థితుల్లో ఉన్న చంద్రబాబు, తెలంగాణ లోకి రానిస్తే కేంద్రం నుంచి వచ్చేవి రాకుండా అడ్డుపడే అవకాశం ఉంటుందని, గోదావరి, కృష్ణా జలాలను తరలించుకునే అవకాశం ఉందని అందుకే కేసీఆర్ ఈ వాఖ్యలు చేసినట్లు గులాబీ ముఖ్య నేతలు చెబుతున్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ సీఎంగా ఉండటంతో చంద్ర బాబుకు అడ్డు లేకుండా పోతుందని అందుకే కేసీఆర్ ముందు చూపుతో చేసిన వ్యాఖ్యలగా బీఆర్ఎస్ నేతలు విశ్లేషిస్తున్నారు. ఎన్డీఏ పేరుతో తెలంగాణలోకి చంద్రబాబు రాకుం డా చేసే ప్రచారం కేసీఆర్ చేపట్టే అవకా శాలు ఉన్న ట్లు తెలుస్తోంది. ఈ ప్రచారంతో తెలంగాణ ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేకేత్తించవ చ్చన్నది ఆయన వ్యూహంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2014, 2018లో మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ గెలవడానికి కారణం తెలంగాణలో చంద్ర బాబు ప్రచారం చేయడమే అన్న విశ్లేషణలు ఉన్నాయి. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు తెలం గాణలో తిరిగితే అది కేసీఆర్‌కు ప్లస్ అవుతుందని రాజకీయ పరిశీలకుల అభిప్రా యం. ఇదే జరిగితే మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అది కేసీఆర్‌కు సెంటిమెంట్ అస్త్రంగా మారనుందని అంటు న్నారు. ఇదే వ్యూహంతో కేసీఆర్ చాలా ఆలోచించే ఈ వ్యాఖ్యలు చేసినట్లు చెబుతున్నారు.

## ఘనంగా కేంబ్రిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్ అంబర్పేట మున్సిపల్ మైదానంలో శనివారం ఉదయం గోల్నాక లోని కేంబ్రిడ్జ్ స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం ను ఘనంగా నిర్వహించారు. స్కూల్ నిర్వాహకుడు ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ యాసిన్ షరీఫ్ అతిధులను ఆహ్వానించాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు హాజరై స్వర్గీయ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించి స్పోర్ట్స్ డే జెండా ఆవిష్కరణ చేసి స్పోర్ట్స్ డేని ప్రారంభించాడు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతోపాటు ఆటలలో రాణించాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అవకాశాలను కల్పి స్తుందని ఆదిశగా విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకెళ్లాలని అన్నాడు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు మన్మోహన్ సింగ్ వేషధారణతో కూడిన చిన్నారుల లఘునాటికలు నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ లక్ష్మణ్ యాదవ్ ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కృష్ణ గౌడ్ ఆనంద్ గౌడ్ శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు. అతిథులను కేంబ్రిడ్జ్ స్కూల్ నిర్వాహకుడు మహమ్మద్ యాసిన్ షరీఫ్, స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ అబదుల్ల సత్కరించారు.వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మన్మోహన్ సింగ్ వేషధారణలో ఉన్నటువంటి విద్యార్థిని ప్రత్యే కంగా అభినందించారు అతిథులు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అసిమా అంతుల్ల కోఆర్డినేటర్ మోహిన్ అహ్మద్ షేక్ అబూ బాకర్ తదితరులు విద్యార్థులను కోఆర్డినేట్ చేశారు.

### డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన

## వ్యక్తికి ఒకరోజు జైలు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఇటీవల కారేపల్లి పోలీసులు చేపట్టిన డ్రంకన్ అండ్ డ్రైవ్ లో తనిఖీలో పట్టుబడిన కామేపల్లి మండలానికి చెందిన శివ కుమార్ కు ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ.. ఖమ్మం మూడో అదనపు ప్రథమ శ్రేణి కోర్టు మెజిస్ట్రేట్ వినుకొండ మాధవి గారు తీర్పు చెప్పారని కారేపల్లి ఎస్సై తెలిపారు. కారేపల్లి పోలీసులు నిర్వహించిన డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడ్డ వారిని కౌన్సిలింగ్ నిర్వహించి అనంతరం వారిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచామని తెలిపారు.

## ఐదేళ్ల తర్వాత సేమ్ సీన్..

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**
తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ లో ఐదేళ్ల పాటు జగన్ సీఎంగా ఉన్నారు. అప్పుడు కాంగ్రెస్ ఇద్దరు కుమ్మక్కయ్యారని, జగన్ తో లాలూచీపడి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టారని ఆరోపించింది. ఇప్పుడు ముఖ్యమంత్రులు మారినా అదే విమర్శ మళ్లీ వినపడుతుంది. ఈసారి తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉండగా, ఏపీలో చంద్రబాబు సీఎంగా ఉన్నారు. కృష్ణానది నీటిని ఏపీ తరలించుకుపోతున్నా పట్టించుకోవడం లేదని అప్పడూ..ఇప్పుడూ ఆరోపణలు ఒక్కటే. దీనికి ముఖ్యమైన కారణం ఇద్దరి ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సాన్నిహిత్యమే కారణమని చెప్పకతపపదు. అదే విపక్షాలకు వరంగా మారిందని చెప్పాలి. ఎందుకంటే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఏపీలో జగన్ సీఎంగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లి వచ్చారు. తర్వాత ఇద్దరి మధ్య బంధం బలపడింది. జగన్ కూడా ప్రగతి భవన్ కు వచ్చి కేసీఆర్ తో ముచ్చటించారు. కేటీఆర్ కూడా జగన్ సీఎం కాక ముందు ఆయన నివాసానికి వెళ్లి మాట్లాడి వచ్చారు. ఇలా ఈ ఇద్దరి మధ్య సఖ్యత అనేది బాగా ఉందని అందరికీ తెలిసిందే. బహిరంగ రహస్యమే. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య సఖ్యత ఉండటాన్ని ఎవరూ తప్పుపట్టడానికి వీలులేదు. కానీ దానిని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ విపక్షాలు ఎదిగేందుకు చేస్తున్న ప్రయత్నమే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటి ఎన్నికల్లోనూ జగన్ గెలుస్తారని కేసీఆర్ వ్యాఖ్యానించారురేవంత్, చంద్రబాబు... ఇక 2023 ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ రాగా, 2024 ఎన్నికల్లో ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చింది. రెండు ప్రభుత్వాలకు సారూప్యత లేదు. అయితే ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే కావడంతో పాటు ఆయన రాజకీయ గురువు అని భావించే చంద్రబాబుతో లాలూచీ పడి రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టుపెడుతున్నారని ప్రస్తుత బీఆర్ఎస్ ఆరోపిస్తుంది. కొంతకాలం క్రితం చంద్రబాబు కూడా వచ్చి రేవంత్ రెడ్డితో సమావేశమై రాష్ట్ర విభజన సమస్యలపై చర్చించి వెళ్లారు. అయితే ఇద్దరి పార్టీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రాష్ట్రం వారికి కావాలి. జగన్ కోసం కేసీఆర్, చంద్రబాబు కోసం రేవంత్ లు రాష్ట్రాన్ని పణంగా పెట్టరు. ఎందుకంటే ఏమాత్రం నలుగురి లో ఏ ఒక్కరు రాష్ట్ర ప్రయోజనాలు పణంగా పెట్టినా ప్రజలు రాజకీయ సమాధి కట్టేస్తారని తెలయని నేతలు కాదు. కృష్ణా నదిని తరలించుకుపోతుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకుండరు. అలాగే రేవంత్ రెడ్డి కూడా మౌనంగా ఉండరు. ఖచ్చితంగా పోరాడతారు. కేఆర్ఎంబీ ఒకటి ఉంది. అది నిర్ణయించిన మేరకే నీటి వాటాలుంటాయి తప్పించి ఎవరిష్టం వారు నీటిని తోడుకుపోయే అవకాశం ఉండదు. కానీ రాజకీ యాలకు ఇవన్నీ అనవసరం. ఎవరు విపక్షంలో ఉన్నప్పటికీ ఈ ఆరోపణలను కట్టిపెట్టి వాస్తవాలను ప్రజల ముందుంచాలి. అయితే రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా ఎవరున్నా సఖ్యతగానే ఉంటూ ఇరురాష్ట్రాల రైతుల, ప్రజలకు సాగు,తాగునీరు అందించగలగాలి. అదే కదా? ఎవరైనా కోరుకునేది. అందుకే విపక్షాలు విమర్శలు మాని సహేతుకమైన సూచనలు చేస్తే బాగుంటుంది

### కొనసాగుతున్న

## మహాకుంభమేళా..

**ఉత్తరప్రదేశ్, తెలంగాణముచ్చట్లు :**



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ముగింపు దశకు చేరుకుంది. మరో ఐదు రోజుల్లో మహాకుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగ మంలో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. 45 రోజుల పాటు జరిగే ఈ కుంభమేళాకు సామాన్య భక్తులతోపాటు ప్రముఖులు కూడా తరలివస్తున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇప్పటికే త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిం చిన విషయం తెలిసిందే. తాజాగా కేంద్ర మంత్రి జేపీ నడ్డా మహాకుంభమేళాను సందర్శించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు చేశారు.కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీన మహాకుంబ మేళా ప్రారంభమైంది. ఫిబ్రవరి 26 శివరాత్రి వరకూ ఈ కుంభమేళా కొనసాగనుంది. దాదాపు 45 రోజులపాటూ జరిగే ఈ మహా కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి దాదాపు 50 కోట్ల మంది భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం ముందుగా అంచనా వేసింది. అయితే, అంచనాలకు మించి భక్తులు తరలివస్తున్నారు. 41 రోజుల వ్యవధిలోనే దాదాపు 60 కోట్ల మంది భక్తులు స్నానాలు ఆచరించినట్లు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మరో ఐదు రోజుల పాటు భక్తుల రద్దీ ఇదేవిధంగా కొనసాగుతే.. మహా కుంభమేళాలాలో పవిత్ర స్నానాలు చేసే భక్తుల సంఖ్య 65 కోట్లు దాటుతుందని యోగి ప్రభుత్వం అంచనా వేస్తోంది. మహా కుంభమేళాలో చివరి రోజైన ఫిబ్రవరి 26న రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా..

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# ఆటను స్పోర్టివ్‌గా తీసుకుని ముందుకు వెళ్ళాలి..



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
నేటి యువత చదువులో రాణిస్తూనే క్రికెట్ క్రీడలో కూడా సముచిత ప్రాధాన్యతను పొందుతూ...అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కోసం కృషి చేసినపుడే ప్రత్యేక గుర్తింపు వస్తుందని తద్వారా క్రీడలకు ప్రాధాన్యత పెడుతుందని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి టీ. సునీల్ రెడ్డి అన్నారు.. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో రాజీవ్ మెమోరియల్ టోర్నమెంట్ 17 వ ట్రోఫీ పేరుతో కొనసాగుతున్న సీనియర్ క్రికెట్ క్రీడాకారుల మ్యాచ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.. ప్రస్తుత గ్రామీణ క్రీడాకారులే రేపటి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చి దిద్దబడాలని ఆయన ఆకాంక్షించారు..భవిష్యత్ లో మన దేశం తరపున కూడా ఆదే విధంగా యువత కృషి చేయాలని వారు అభిలషించారు... ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము చదువుకునే రోజుల్లో నుంచి నేటి వరకు తాము కూడా క్రీడా ప్రేమికుల మేనని, యువత క్రికెట్, ఇతర జాతీయ స్థాయి క్రీడలలో చురుకుగా పాల్గొంటేనే అన్ని రంగాల్లోనూ రాణించవచ్చు అని వారు ఉద్ఘాటించారు. క్రీడాస్ఫూర్తితో ఆడుతూ.. పలువురికి ఆదర్శంగా నిలువాలని కోరారు.. తొలుత ముఖ్యఅతిథులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతీన్, జర్నలిస్ట్ జానిపాషా, సీనియర్ క్రీడా కారిణి అంజలిలు, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. గెలుపొందిన విజేత లకు బాబురావు జ్ఞాపకార్ధంగా రూలింగ్ ట్రోఫీని అందజేయ బడుతుందని మతీన్ పేర్కొన్నారు.. తెలంగాణ జిల్లాల క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో జరిగే టోర్న మెంట్‌కు నిర్వాహకులు మహమ్మద్ మతీన్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈమేరకు నిర్వాహకులు మతీన్ ముఖ్య అతిథులకు, వాలీబాల్ కోచ్ అక్బర్ అలి, సురేష్ ఎవరంటే స్కేటింగ్ కోచ్ సురేష్, బాస్కెట్ బాల్ కోచ్ చందు, పాల్గొనగా, డాక్టర్ ప్రవీణ్ కుమార్, బిల్డర్ చావా రాము, వి.సీద్దు, సీనియర్ క్రీడాకారిణి అంజలిలు టోర్నమెంట్‌కు సహకరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈకార్యక్రమంలో వి.సిద్దు, శోభన్, ఇబ్రహీం వెంకటేష్, సతీష్ , నరసింహారావు, ఇబ్రహీం, వెంకటేష్, యువ అంపైర్లు తదితరులు పాల్గొన్నారు..

**క్రీడా పోటీల వివరాలు..**

శనివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్ లో తొలి సెమీఫైనల్‌లో ఖమ్మం అర్బన్ వర్సెస్ కల్లూరు జట్ల తలపడగా.. కల్లూరు జట్టు పై ఖమ్మం అర్బన్ జట్టు 7 వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసి విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది.. రెండవ సెమీఫైనల్ మ్యాచ్ నేలకొండపల్లి వర్సెస్ మణుగూరు జట్ల తలపడగ మణుగూరు జట్టు పై నేలకొండపల్లి జట్టు 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్ కు చేరుకుంది. మొదట మ్యాచ్ ఖమ్మం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది .బ్యాటర్లు రాజ్ కుమార్ (30), అనిల్(25), రామకృష్ణ(18) పరుగులు చేశారు.కల్లూరు బౌలర్లు నరసింహారావు 2,సాయిమాధవ్,అశోక్, అఖిల్,రమేష్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.తరువాత బ్యాటింగ్‌కు దిగిన తల్లాడ టీమ్ 16 ఓవర్లలో 82 పరుగులు చేసి ఓటమి పాలైనారు.బ్యాటర్ షానవాజ్ 30 పరుగులు చేశారు.ఖమ్మం అర్బన్ బౌలర్లు రామకృష్ణ 2,నవీన్ 2, ఆశ్రాఫ్ 2 వికెట్లు తీసుకున్నారు. నవీన్ బెస్ట్ బౌలర్ గా నిలిచారు. రెండవ మ్యాచ్ లో టాస్ గెలిచిన మణుగూరు జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకొని 16 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 114 పరుగులు చేసింది.బ్యాటర్లు సాగర్ 36,ఇమ్రాన్ 13 పరుగులు చేశారు. నేలకొండపల్లి బౌలర్లు వెంకటేష్ 2,శ్రీను ,తిలక్ కిషోర్,కిషోర్ తలా ఒక వికెట్ తీసుకున్నారు. తరువాత బ్యాటింగ్ చేసిన నేలకొండపల్లి జట్టు 12.1 ఓవర్లలో 116 పరుగులు చేసి 7 వికెట్ల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది.బ్యాటర్లు అశోక్ 58, చంద్రకాంత్ 41 పరుగులు చేశారు.మణుగూరు బౌలర్ ఇమ్రాన్ 3 వికెట్లు తీసుకున్నారు.ఫైనల్‌కు చేరుకున్న ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి జట్లు.





# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**హసన్‌పర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ కమిషనరేట్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే ఓఆర్ఆర్ పైన శనివారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందినట్లు కేయుసి ఇన్స్పెక్టర్ ఎస్. రవికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తేదీ 22 శనివారం మధ్యాహ్నం 2:30 గంటల ప్రాంతంలో కేయూసి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే 163 పైన రెడ్డిపురం దగ్గరలో టీజీ 04 బి 1355 ద్విచక్ర వాహనంపై ఆరేపల్లి వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న క్రమంలో వెనక వైపు నుండి అతివేగంగా వచ్చిన టీఎస్ 27 ఏ 2356 నంబరు గల కెయువి 100 మహేంద్ర కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనదారులైన గడ్డం చైతన్య వయసు 24 రామగిరి పెద్దపల్లి జిల్లా నివాసి, ఎర్ర అఖిల్ వయసు 28 కరీమాబాద్ వరంగల్ జిల్లాకు చెందిన ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందినట్లు కేయూసి సిఐ ఎస్.రవికుమార్ తెలియజేశారు. మృతుల బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆక్సిడెంట్‌కు కారణమైన కారును సీజ్ చేసి నిందితుడిని అరెస్టు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# దేవుని మందిరం పరలోకరాజ్యానికి మార్గం





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
దేవుని మందిరంలో ప్రార్థన పరలోకరాజ్యానికి మార్గమని యావె సమాజ ప్రార్థనా మందిర పాస్టర్ పాలడుగు రత్నపాల్ అన్నారు. ఖమ్మం నగరంలోని రమణగుట్టలో యావే సమాజ ప్రార్థన మందిర 9వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా పాస్టర్ రత్నపాల్ బైబిల్ ను బోధిస్తూ... పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ లోని అదికాండం 28 : 17, 2దినవృత్తాంతములు 7 : 13-14, కీర్తనలు 84 : 4 వాక్యాలను పరిశీలించినట్లయితే పరమ తండ్రి అయిన యావె మందిరం ప్రాముఖ్యతను తెలియజేస్తుందన్నారు. కొత్త నిబంధన 1తిమోతి 3 : 14-15 ప్రకారం సత్యాన్ని అనుసరించే సంఘమే దేవుని మందిరం అని స్పష్టం చేశారు. ప్రవక్తలు, శిష్యులు, యాషువ మెస్సీయ వారు ఆచరించిన లేఖానుసారమైన 1 పేతురు 2 : 5 ప్రకారం ధర్మశాస్త్రము, కట్టడలు, పండుగలు, దినాలు ఆచరించువారే ఆత్మ సంబంధమైన మందిరాలుగా కట్టబడుతున్నారని అన్నారు. వారికి పరలోకరాజ్యం కలదన్నారు. బైబిల్ నందు ఎలాంటి సందేహాలున్నా పూర్తి వివరాలకు 9989841107 ఈ నెంబర్ ను సంప్రదించాలని అన్నారు. ముందుగా చేసిన ప్రారంభ ప్రార్థనలు, భక్తిశ్రద్ధలతో విశ్వాసులు, చిన్నారులు పాడిన పాటలు, చదవబడిన ధర్మశాస్త్రము, పరలోక ప్రార్థన ఎంతో విశ్వసనీయతను కనబరిచాయి. అనంతరం సంఘ పెద్దల కమిటీ ఏర్పాటు జరిగినది. వారిలో బాసిపంగు ప్రసాద్, మోదుగు మోషే, ఆంబోజి జీవరత్నం, పాలడుగు అభిషేక్, గడ్డం కలమ్మ, జిల్లా ఏమీమా, మోదుగు సుధ ఉన్నారు. వీరు సంఘ అభివృద్ధికి, సువార్త పరిచర్యకు, సంఘ కాపరికి, సంఘానికి మధ్య వారిదిగా ఉంటూ దేవుని వాక్యానికి లోబడి పనిచేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సువార్తికులు ఆర్ నెహెమ్యా పాల్, సువార్త సహకారులు వడ్లమూడి ప్రశాంత్, రూప్లాల్, కొరకుప్పుల డేవిడ్, పాలడుగు అనిత, ఆంబోజి పావని, సుజాత, స్వరూప, పర్మిళ, ఎస్తేరు, రూతు, రిబ్కా, కొరకుప్పుల సునీత, దానియేలు, హానోకు, ఐజక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం, అలాంటి ఉల్లంఘన అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

# పీఎం కిసాన్ స్కీమ్ 19వ విడత నిధులు విడుదల

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**



రైతుల కోసం మోడీ సర్కార్ ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. కేంద్రం అమలు చేస్తున్న పథకాలలో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ఈ స్కీమ్‌లో రైతులకు ఏడాదికి రూ.6000 చొప్పున అందిస్తుంది. అది కూడా ఒకేసారి కాకుండా మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. ఇప్పుడు 19వ విడత రావాల్సి ఉంది..ఈ సందర్భంగా బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ మాట్లాడుతూ... పీఎం కిసాన్ స్కీమ్ 19వ విడత డబ్బులు ఈనెల 24వ తేదీన ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రధాన మంత్రి విడుదల చేయనున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం రైతులకు ఏటా 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఈ మొత్తాన్ని పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద డీబీటీ ద్వారా రైతుల ఖాతాకు బదిలీ చేస్తారు. ప్రతి 4 నెలల వ్యవధిలో 3 విడతలుగా 2 వేల రూపాయల చొప్పున రైతుల ఖాతాలో జమ కేంద్రం చేస్తుందని వారు తెలిపారు. ప్రస్తుతం ఈ పథకంలో 18 వాయిదాలు విడుదలయ్యాయి. ఇప్పుడు రైతులు తదుపరి విడత కోసం ఎదురు చూస్తున్నారు. చివరి విడత అంటే 18వ విడత అక్టోబర్‌లో విడుదలైంది. దీని ప్రకారం తదుపరి 19వ విడత గడువు ఫిబ్రవరిలో ఉంటుంది. అందువల్ల ఫిబ్రవరి నెలలో 19వ తేదీని విడుదల కావచ్చని భావించారు కానీ ఈ సంవత్సరానికి 19వ తేదీకి బదులు 24వ తేదీన విడుదల కానున్నాయని వారన్నారు. గత సంవత్సరం 16వ విడత ఫిబ్రవరి 28న విడుదలైందని కాబట్టి 19వ విడత కూడా అదే తేదీన విడుదల కావచ్చని అనుకున్నప్పటికీ కొన్ని అని వారి కారణాలవల్ల నెల 24వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని వారన్నారు. అయితే అధికారికంగా ఇంకా ఎలాంటి సమాచారం వెల్లడి కానప్పటికీ, 19వ విడత నాలుగు నెలల వ్యవధి ఫిబ్రవరి 24న రైతుల ఖాతాలో చేరుతాయని వారు తెలిపారు.

## నేడు మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల

# అవగాహనా సదస్సు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
మాదిగ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల అవగాహనా సదస్సును ఖమ్మంలోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం 1 గంట నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు డాక్టర్ జె.చంద్రమౌళేశ్వరరావు, బొక్కా దయాకర్, కె.అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వ్యాపార రంగంలో రాణించడం ఎలా.? పారిశ్రామిక రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా మనుకున్న అవకాశాలు, మార్కెటింగ్ రంగంలో మెజార్టీ వాటాను పొందడం ఎలా..? వివిధ రకాల పరిశ్రమ స్థాపనకు స్థలం పొందడ ఎలా..? వ్యాపార రంగంలోకి ప్రవేశించకపోతే జరిగే నష్టాలు, కలిగే ప్రయోజనాలు తదితర అంశాలపై నిపుణులచేత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు గుంటూరుకు చెందిన ఈటిఎండి ఫౌండర్ ఏ.ఎం డేవిడ్ రాజు, కెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జె.మధుకర్ హాజరు కానున్నట్లు తెలిపారు. మాదిగ నిరుద్యోగులు ఈ సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# నాగమణి మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. ఆమె మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దు:ఖ సాగరంలో ఉన్న కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. హరిప్రసాద్, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. మనో నిబ్బరం కలిగించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ నేత మాజీ ఎంపీ బహిరంగ లేఖ

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**
కాళేశ్వరం ప్రాజెక్టు ను బద్నాం చేసేందుకు మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై కాంగ్రెస్ బిజేపి రాజకీయం చేశాయని బిఆర్ఎస్ నేత మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆరోపించారు. మరమ్మత్తుల పేరుతో కాలయాపన చేస్తూ రైతులతో చెలగాటం ఆడొద్దని హితవు పలికారు. కరీంనగర్లో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావుతో కలిసి మీడియాతో మాట్లాడిన వినోద్ కుమార్, కాంగ్రెస్ ప్రభుత్వ తీరు బిజెపి నేతల వైఖరిపై మండిపడ్డారు. కేసీఆర్ నేతృత్వంలో పదేళ్ళు రైతులకు సాగునీటికి డోకా లేకుండేనని, కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రైతులకు నీళ్లు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. మరమ్మత్తులకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అనుమతులకు సంబంధం లేదని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో డ్యాం ఓనర్ గా తెలంగాణ ప్రభుత్వం ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవాలని ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాయడంతోనే స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నుంచి మేడిగడ్డ అంశం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ పరిధిలోకి వెళ్ళిందన్నారు. మేడిగడ్డ బ్యారేజ్ పాక్షిక కుంగుబాటును చూపించి కాళేశ్వరం ప్రాజెక్టు ఒక విఫల ప్రాజెక్టుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా కుంటి సాకులు చెబుతూ కాలయాపన చేయకుండా తక్షణ చర్యలపై దృష్టి పెట్టాలని కోరారు. బ్యారేజీల శాశ్వత మరమ్మత్తులు పూర్తిచేసి కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లను వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

## అటవీ ప్రాంతాల్లో తునికాకు మోడెం నరికించాలి




**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అటవీ ప్రాంతంలో తునికాకు సేకరణకు మోడం విస్తృతంగా నరికించాలని 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని. గత బోనస్ బకాయిలు చెల్లించాలని. బీమా సౌకర్యం కల్పించాలని శనివారం చర్ల రేంజర్ అధికారికి సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కె .రంగారెడ్డి కోరారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ. తునికాకు సేకరణ ద్వారా సుమారు 13 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ఇది ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం తర్వాత ఆదివాసులకు ఇతర పేదలకు రెండో ఆదాయంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి తునికాకు సజావుగా నడిపించాలని మోడెం నరికించే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకురాలు కె .కల్పన, దాసరి సాయి, మునిగేలా శివ ప్రశాంత్ సుజాత ,మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య ,సరళ ,లక్ష్మక్క కృష్ణ,నాగరాజు, రాజశేఖర ,రామ్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**భద్రాద్రి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (న్యూస్ 10):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు యాదవ బజార్‌కీ చెందిన గుడిశెట్టి వెంకన్న ఐదు రోజుల క్రితం మృతి చెందినారు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

## కోదండరాంను కలిసిన ఆదివాసీ నాయకులు



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :**

హైదరాబాద్, తార్నాకలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను ఆదివాసి సమస్యలు, డిమాండ్లపై ఆదివాసి ఐకాస రాష్ట్ర కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అలెం కోటి, ఎన్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలువాయి ఉషాకిరణ్ కలిశారు. జీవో.నం.3 ను సుప్రీంకోర్టు కొట్టేయడం వల్ల గత 5 ఏండ్ల నుండి ఏజెన్సీలో ఆదివాసిలు అనేక ఉద్యోగాలు కోల్పోయారని ,తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 100 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్సు ఇచ్చే విధంగా కృషి చేయాలని పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని, వివాదంలో ఉన్న ఏజెన్సీ మణుగూరు, పాల్వంచ, మంద మర్రి గ్రామాలకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని, ఇసుక పాలసీలో పూర్తిగా పీసా చట్టం ప్రకారం ఆదివాసీలకే కల్పించాలని, మణుగూరు-బీటిపిస్ భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని, ఐటీడీఏలకు పాలక మండలి సమావేశాలు ఏర్పాటు చేయాలని, నల్లమల అటవీ ప్రాంతం చెంచు పెంటి, గూడేల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కోదండరాం స్పందించి మార్చి మొదటి వారంలో రాష్ట్రం లోని అన్ని ఆదివాసి సంఘాల ప్రతినిధులతో సెమినార్లు చర్చలు జరిపి గవర్నర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ 10వ వార్డు గండిమైసమ్మలోని హరహర క్షేత్ర దేవాలయం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ఆలయ వార్షిక మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మేడ్చల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ ఛైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, మహేందర్ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, ఆకుల బాబు, అలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి



**దామెర, తెలంగాణ ముచ్చట్లు :**

ప్రపంచ దేశాలు మెచ్చిన మన భారత రాజ్యాంగాన్ని మనువాధుల చెర నుండి రక్షించుకోవాలని,దేశ వ్యాప్తంగా దళితు లపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలను అరికట్టాలని, దళితులు, గిరిజను లు, ఆదివాసుల హక్కుల కోసం పటిష్ఠంగా తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి నిందితులపై కఠిన శిక్షలు వేయాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం దామెర మండల కేంద్రములో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మండల స్థాయి కార్యకర్తల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించిన హక్కులు, ఆవకాశా లను బిక్షగా కాకుండా హక్కుగా ప్రభుత్వాలు, అధికారులు అమలు చేసే విధంగా డిబిఎఫ్ కార్య కర్తలు అంకితభావంతో పనిచేయాలన్నారు. దళితులు మంచి దుస్తులు తోడుక్కున్న, తినే తిండి మీదా ఆంక్షలు పెడుతూ,అంబేద్కర్ రింగ్ టోన్ పెట్టుకున్న, పెండ్లిచేసుకోని గుర్రపు బండిపై ఉరేగిన దాడులు చేస్తూ,దళిత విద్యార్థులు బుల్లేట్ బండి నడిపిన చేతులు నరుకుతున్న సమాజంలో ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలని,పాలు తాగే పసి పాపనుండి పండు ముసలి వరకు వదలకుండా హత్యాచారాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న యాంత్రాంగాన్ని చూస్తే చాల దారుణమన్నారు. విద్యకు బడ్జెట్‌లో 15 శాతం నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. గృహ జ్యోతిలో 200 యూనిట్లలో భాగంగా దళితులకు జీరో బిల్లు గ్రామాలలో రాని కుటుంబాలు చాల వరకు ఉన్నాయన్నారు. బిల్లులు కట్టాలని విద్యుత్ అధికారు లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని,వెంటనే అన్ లైన్ ఆప్షన్‌లో డాట ఏంట్రి చేసి జీరో బిల్లు వచ్చే విధంగా అధికారులు చోరవచూపాలన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారంభించి కూలీలందరికి పనులను కల్పించాలన్నారు. దళితుల భూములను అప్పనంగా కాజేస్తున్న భూ భకాసురు లపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళా నాయకురాలు బొర్ర సంపూర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్, జిల్లా కార్యదర్శి మేకల అనిత, సీనియర్ అంబేద్కర్ వాధి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దండు విజేందర్, డిబిఎఫ్ నాయకులు బౌతు రాధ, అనిత, మానస, విజయ, సారయ్య, సాంబయ్య, కట్టయ్య, అనిల్, బిక్షపతి, కొమ్మాలు పాల్గొన్నారు.

### డిబిఎఫ్ మండల కమీటీ ఎన్నిక

నూతన మండల కమీటీని ఎన్నుకున్నట్లు డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ తెలిపారు. మండల అధ్యక్షులుగా భాగాధి కుమారస్వామి (ముస్త్యాలపల్లి), ప్రధాన కార్యదర్శిగా గోవిందు అనిత (పులుకుర్తి),ఉపాధ్యక్షులు గా గరిగే గౌతమ్, చిలువేరు అనిల్, కార్యదర్శులుగా జన్ను కుమార స్వామి (ఊరుగొండ) జి.విజయలను ఎన్నుకున్నారని కమీటీ సభ్యులుగా శాతరాసి బిక్షపతి, మానస, పుష్పలత, బి.రవి తదితరులను ఎన్నుకున్నారన్నారు.

## ప్రభుత్వమే జీవాలకు దాణా సరఫరా చేయాలి

**జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్**

**చిల్పూర్, తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో ఉన్న టువంటి గొర్రెలు, మేకల మేతకు కాపరులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారని వాటి పోషణ భారంగా మారిందని మేత వనరులు కోసం దూర ప్రాంతాలకు వలస వెల్లవలసిన పరిస్థితులు నెల కొన్నాయని ప్రభుత్వమే ఉచితంగా దాణా సరఫరా చేయాలని జీఎంపీఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదం రమేష్ కోరారు. శనివారం ఆయ న మాట్లాడుతూ ప్రభుత్వం గొర్లకాపరుల సమస్య లపైన దృష్టి పెట్టి జీవాలకు వరి కోతలు ముగిసే వరకు అందించాలని అన్నారు. పశు సంవర్ధక శాఖ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణ యం తీసుకొని వలస గొర్ల కాపరులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామా ల్లోని పంటకు పనికి రాని ప్రభుత్వ భూములను గొర్రెలు, మేకల మేతకు సొసైటీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టి లో ఉంచుకుని గ్రామాల్లో పశువులకు నీటి కొరత ఏర్పడకుండా చూడాలని అన్నారు. పశు వైద్య శాలల్లో మందులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు సంవ త్సరాలుగా నట్టల నివారణ మందులు ఎందుకు ఇవ్వడం లేదో అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## వైభవంగా శివరాత్రి మహోత్సవాలు

**తిరుపతి తెలంగాణ ముచ్చట్లు :**

కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిం చనున్నామని ఆలయ ఈవో మునిశేఖర్ ఆలయ అర్చకులు వినోద్ స్వామి గురుకుల్ అన్నారు. తిరుపతి రూరల్, తిరుచా నూరు వద్దగల యోగి మల్లవరం గ్రామంలో వెలసి ఉన్న మహిమాన్వి తమైన కామాక్ష్యంబ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి మహోత్సవాలను ప్రతి ఏటా కనుల పండువగ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రి జరగనున్న నేపథ్యంలో ఆల యాన్ని సుందరికరి ంచే పనులను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వినోద్ గురుకుల్ మాట్లాడుతూ ఫిబ్రవరి 26వ తేదీ ఉదయత్పూర్వం 2.30 గంట లకు ప్రత్యేక అభిషేకంతో శివరాత్రి మహోత్సవాలు ప్రారంభమ వుతాయని తెలిపారు. మధ్యాహ్నం 2.00 నుండి 4.00 వరకు అభిషేకాలు ఉంటా యని అలాగే రాత్రి 10 నుండి స్వామి వారికి నాలుగు పర్యా యాలు రుద్రాభిషేకాలు ఉంటా యని అన్నారు. 27వ తేదీ న ప్రత్యేక అన్నదాన కార్యక్రమం ఉంటుందని అలాగే స్వామి అమ్మ వార్లకు 28వ తేదీన కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరుగుతుంది అని అన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే వారికి స్వామి అమ్మ వార్ల ప్రసాదాలు అందజేయడం జరుగుతుం దని వివరించారు. కావున భక్తులందరూ మహాశివరాత్రి ఉత్సవంలో పాల్గొ ని శివయ్య కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది మురళి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలకు బీరువా, ఫర్నిచర్ అందజేత



**సిద్దిపేట, తెలంగాణ ముచ్చట్లు :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు సహాయం చెయ్యాలని జనవరి 26 నాడు పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్ లలో ఫర్నిచర్స్ లేవని శనివారం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు మా బాధలు చూసి ముందుకొచ్చి సహకరించిన లాస్య (భార్గవి) శ్రీనివాస్‌కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామం మల్లన్న సాగర్‌లో ముంపునకు గురికాక ముందు పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి అని అన్నారు. ఇప్పుడున్న పాఠశాల ఎంతో విశాలంగా నిర్మించారు కానీ సౌకర్యాలు మాత్రం మర్చిపోయారని అన్నారు. ఈ స్కూల్లో సెవెంత్ వరకు ఉన్నా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇంక ఇద్దరు ఉపాధ్యాయుల్ని అందించాలని జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సి అర్ పి చంద్రశేఖర్, సిరిమిళ్ళ అశోక్ పాల్గొన్నారు.

## పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు



**సిద్దిపేట,తెలంగాణ ముచ్చట్లు :**

వాసవి క్లబ్,వాసవి క్లబ్ వనిత సిద్దిపేట ఆధ్వర్యంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ సమన్వయకర్త పుల్లూరి శివకుమార్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయం తో వైశ్యభవన్ గోశాలలో గోవులకు ఆహారంగా ఆకుకూరలు, కూరగాయలు అందించడం జరిగినది. సిద్దిపేట గ్రామానికి చెందిన నిరుపేదలు చీకోటి లక్ష్మి లక్ష్మయ్య దంపతుల కూతురు వీణ వివాహానికి 50 కిలోల బియ్యము అందించడం జరిగినది. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని అన్నారు . ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పుల్లూరి శశాంక్,డి,ఎస్,ఓ చింత రాజేంద్రప్రసాద్, జోన్ చైర్మన్లు చకిలం రవి,అర్వపల్లి హరికిరణ్,పూర్వ అధ్యక్షురాలు పుల్లూరి నాగరాణి,అధ్యక్షులు మురంశెట్టి కుమార్,చిగుళ్ళపల్లి మంజుల,ప్రధాన కార్యదర్శి చిగుళ్ళపల్లి సత్యనారాయణ,బెజగాం రూపా,కోశాధికారి బెజగాం రమేష్,గ్రీటింగ్స్ చైర్మన్లు మర్యాల వీరేశం,ఆమెటి స్వప్న,పెద్ది శ్రీనివాస్,గౌరిశెట్టి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

బీసీలలో అత్యంత వెనుకబడిన వర్గాలైన సంచార జాతుల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు లేఖ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేసినారు. సుబేదారిలో జరిగిన సమావేశంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి బీసీ కార్పొరేషన్ ఎంబిసి ల సంక్షేమానికి ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే సంచార జాతుల సంక్షేమానికి కూడా సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి నామమాత్రంగా నిధులు కేటాయిస్తున్నా ఆ కేటాయించిన నిధులు సంచార జాతుల కి ఒక్క పైసా కూడా చేరటం లేదు కాబట్టి సంచార జాతులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటానికి సంచార జాతులకు కూడా ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అభిప్రాయబడినారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రభుత్వం సంచార జాతుల పక్షాన ఏ ఒక్క నిర్ణయాత్మక చర్య చేపట్టలేదు నిర్ణయం తీసుకోలేదు కాబట్టి సంచార జాతులకి న్యాయం చేసే విధంగా రాబోయే బడ్జెట్ లో సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్ వినయ్ చారి శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు :**
ఈనెల 27వ తేదీన జరగనున్న మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి కి మద్దతుగా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశం లో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండ సురేఖ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో టీజీఐఐపి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అంజి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్ఆడుతూ 14 నెలల్లో 56 వేల మందికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం కచ్చితంగా ఉద్యోగాలు భర్తీ కొనసాగుతుందన్నారు. ఆరోగ్యశాఖలో 7500 ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఎన్నికల కోడ్ అయిపోగానే మిగిలిన ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామన్నారు. కుల, మత రాజకీయాలకు కాంగ్రెస్ పార్టీలో అవకాశం లేదన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి వెన్నెముక..మీరు లేనిది మేము లేమున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యాప్రదాత. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి వివరించాలని మంత్రి కార్యకర్తలను కోరారు.కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని బీఆర్ఎస్, బీజేపీతో దోస్తీ కట్టింది. ఆ రెండు పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం జరిగింది. రఘునందన్ ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచిన అభివృద్ధి చేసింది ఏమి లేదు. బీజుఏపీ కి ఎంపీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ జరగడంతో రఘునందన్ గెలిచారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా తెలంగాణకి గుండు సున్నా తెచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఎందుకు ఓటెయ్యలో ఆపార్టీ నేతలు సమాధానం చెప్పాలి.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ గెలిచి సీఎం రేవంత్ రెడ్డి కి గిఫ్ట్ గా ఇవ్వాలి. తెలంగాణని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన సీఎం రేవంత్ రాష్టాన్ని సమర్ధంగా నడిపిస్తున్నారని అన్నారు.

# ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షురాలిగా విజయశ్రీ చౌదరి

**హైదరాబాద్ తెలంగాణ ముచ్చట్లు :**
లవ కుశుల జన్మస్థానంగా పేరొందిన కర్ణాటక కోలార్ జిల్లాలో లవకుశ జన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అని స్థాపించి పలు దైవిక కార్యక్రమాలు యావత్ దేశమంతటా నిర్వహిస్తున్నామని, ఈ ట్రస్ట్ రామ జన్మభూమి ట్రస్ట్‌కు అనుసంధానంగా పని చేస్తుందని, ట్రస్ట్ ఫౌండర్ చంద్రశేఖర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన తెలంగాణ రాష్ట్రానికి ట్రస్ట్ అధ్యక్ష, కార్యదర్శులుగా నూతనంగా నియమితులైన డాక్టర్ నంబూరి విజయశ్రీ చౌదరి,సదానందం లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక లోని ముల్ బగల్ జిల్లా అవని అనే గ్రామం నుండి ఏప్రిల్ నాలుగవ తేదీన శ్రీ రామ శోభాయాత్ర ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన కార్యవర్గం శ్రీరాముని, లవకుశుల పేరుతో ధర్మం గురించి ప్రతీ గ్రామంలో వివరిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# మహా శివరాత్రి, రంజాన్ ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్**
**అశ్విని తానాజీవాకడే**

**వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ఏర్పాట్ల పై సమీక్షా**

**వేసవిలో నీటి సమస్యల పరిష్కారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
మహా శివరాత్రి, పవిత్ర రంజాన్ పండుగల ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీవాకడే అధికారులను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మహా శివరాత్రి రంజాన్ పండుగల నేపథ్యం లో చేయాల్సిన ఏర్పాట్ల పై అధికారులతో నిర్వహించిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహా శివరాత్రి సందర్భం గా బల్ది యా పరిధి వరంగల్ నగర పరిధిలో 30 ఆలయాలు హన్మకొండ పరిధిలో 45 ఆలయాల్లో ఎలక్ట్రికల్ విభాగ అధికారులు లైటింగ్ ఏర్పాట్లు శానిటేషన్ అధికారులు ఆలయ ఆవరణలు పరిశుభ్రం గా ఉంచడంతో పాటు డస్ట్ బిన్‌ల ఏర్పాటు ఉండాలని భక్తుల సౌకర్యార్థం మంచి నీటి ఏర్పాట్లు చేయాలని అంతే కాకుండా ఆలయ పరిసరాలలో ఫాగింగ్ చేయించాలని రంజాన్ పవిత్ర ఉపవాస దీక్షలు మార్చి 2 నుండి ఏప్రిల్ 2 వరకు కొనసాగే అవ కాశం ఉన్నందున వరంగల్ పరిధి లో 55 మసీదుల్లో హన్మకొండ పరిధి లో 55 మసీదుల్లో ఎలక్ట్రికల్ విభాగం వారు సీరియల్ బల్బుల తో అందంగా అలంకరించాలని జిల్లా కలెక్టర్ సూచించినట్లు వక్ఫ్ బోర్డు నుండి తగు ఏర్పాట్లు చేసేలా చూడాని మసీదుల్లో శానిటేషన్ తో పాటు ఫాగింగ్ చేపట్టేలా చూడాలని షబ్ -ఏ- బరాత్ పండుగ సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా కమిషనర్ అధికారులకు సూచించారు.నీటిసరఫరా తీరు పై సమీక్షా.. వేసవి కాలం నేపథ్యం లో బల్దియా వ్యాప్తం గా నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్నారు. నగర వ్యాప్తం గా ఉన్న ఫిల్టర్ బెడ్‌లలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికా రులను అడిగి తెలుసుకున్నారు. వడ్డేపల్లి కే యు సి ఫిల్టర్ బెడ్‌ల యందు పంపు సెట్లు ఏర్పాటు చేయాలని నీటి సరఫరా తీరు పై వర్క్ ఇన్స్పెక్టర్‌లు ఏఈలు క్షేత్ర స్థాయిలో రెగ్యులర్‌గా పర్యవేక్షణ జరపాలని తక్షణ అవసరాలకోసం రోజు వారీ లేబర్ లను ఏర్పాటు చేసుకోవాలని నీటి సరఫరా జరుగుతున్న బావుల్లోబ్లీచింగ్పౌడర్ వేయాలని పనిచేయని బోర్ వెల్స్ చేతి పంపులకు వెంటనే మరమ్మత్తులకు చేయించాలని నగర పరిధి లో నీటి సరఫరా జరగని ప్రాంతాల్లో 24 వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని నగరంలో 85% ప్రాంతాల్లో రోజువారీ నీటి సరఫరా 15% ప్రాంతాల్లో రోజు విడిచి రోజు నీటి సరఫరా జరగాలని నీటి సరఫరాకు సంబంధించి చిన్న చిన్నమ రమత్తులు ఉంటే పూర్తి చేసి నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని ఎస్ ఈ సంబంధిత అధికారులతో నీటి సరఫరా తీరుపై రోజు సమీక్షించాలని వేసవి కాలం నేపథ్యంలో నగర అవసరాలకు సరిపడే నీటి నిల్వలు ధర్మసాగర్‌లో అందుబాటులో ఉన్నా యని నీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఎదురైతే టోల్ ఫ్రీ నెం: 9701999645, 7207908583 వాట్సాప్ నం: 9701 999676లలో సంప్రదించాలని కమిష నర్ నగర వాసులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర బయాలజిస్ట్ మాధవరెడ్డి ఎంహెచ్ఓ డా. రాజేష్ ఈ ఈ లు మహేందర్ శ్రీనివాస్ సంతోష్ బాబు డి ఈ లు రంగారావు రాజ్ కుమార్ రవి కిరణ్ సానిటరీసూపర్వైజర్లు భాస్కర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సుందర్ రాజ్ యాదవ్‌ను ఎమ్మెల్సీగా గెలిపించాలి



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**
వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ కోరారు. కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాగరాజు గౌడ్ మాట్లాడుతూ బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ బీసీ వాదాన్ని భుజస్కందాలపైన వేసుకొని ఎన్నో సంవత్సరాలుగా బీసీలను ఒక్క తాటిపైకి తీసుకురావడం కోసం బీసీల్లో చైతన్యం తీసుకురావడం కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. బీసీ ఉపాధ్యాయులు అందరూ ఓటు వేసి గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాహుల్ గాంధీ మాటకు విలువ లేదని సామాజిక న్యాయాన్ని బొంద పెట్టారని మండిపడ్డారు బీసీ ఉద్యోగులు మేల్కొని సుందర్ రాజ్ యాదవ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులు ఈ ప్రభుత్వానికి మరొక పాఠం బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు అజయ్ సింగ్, రత్నం, సాయికుమార్ , మురళి సోషల్ మీడియా ఇంచార్జ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు కీలక పాత్ర వహించాలి: ఎమ్మెల్యే నాయిని

**కోరుట్ల, తెలంగాణ ముచ్చట్లు :**
ఈనెల 27న జరగబోయే కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీలక పాత్ర వహించాలని కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఆయన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు,ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ బాషా వేణు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలసి ఎమ్మెల్సీ ఎన్నికలపై కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వట్మూరీ నరేందర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యు ఐ, మహిళా కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు నిరంతరాయం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎంత వ్యత్యాసం ఉందో ప్రజలే గమనించాలన్నారు. ఉద్యోగస్తులు ఉద్యోగాలు చేయడమే కానీ ప్రమోషన్లు ఉండేది కావని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాడు 6,500 కోట్ల అప్పులు ఉన్నప్పటికీ కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మొదటి తేదీనే జీతాలు అందిస్తున్నామని గత ప్రభుత్వంలో ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కమిట్మెంట్తో ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు. కమిట్మెంట్ ఉన్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించాలని కోరారు .నరేందర్ రెడ్డి ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి రేపు ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటారని కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నామని గత ప్రభుత్వాలు పదేళ్లలో చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ తో ఉద్యోగ కల్పన చేపట్టడం జరిగిందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ ద్వారా 11 రకాల సరుకులను అందిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఒక బియ్యాన్ని మాత్రమే సరఫరా చేసిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీలను, చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డి గెలుపులో ఎక్కడ ఎక్కువ మెజారిటీ వస్తే అక్కడ అభివృద్ధి అనేది ఎక్కువ జరుగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెజార్టీ దిశగా కృషి చేయాలన్నారు.. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రశ్నించే గొంతుకగా జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించామని అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని కూడా అదే విధంగా గెలిపించాలని కోరారు.. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 లక్షల 45 వేల కోట్లు ఉంటే కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1 లక్ష 45 వేల ఓట్లు ఉన్నాయన్నారు.. అలాగే కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 8,763 ఓట్లు ఉన్నాయని అందులో 8 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యు ఐ మహిళా కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ విభాగాల నేతలు కృషి చేయాలన్నారు.. ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కులమతాలకు అతీతంగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు లక్ష రూపాయల ఖర్చు చేస్తూ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అర్పించారు కాంగ్రెస్ సోషల్ మీడియా అప్రమత్తంగా ఉండి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టే విధంగా కృషి చేయాలన్నారు.. నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎంతో సేవ చేస్తూ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో డీఎస్సీ ద్వారా 60 రోజుల్లోనే 8500 ఉద్యోగాలు గ్రూప్ వన్ ఉద్యోగాలు వివా వికాసం ద్వారా 52 వేల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని ఆయన గతంలో ఇండ్లలోకి వెళ్లి ట్యూషన్ చెప్పేవారని సుమారు 20, 30 కిలోమీటర్ల దూరం వెళ్లి ట్యూషన్ చెప్పిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి అన్నారు. అలా అంచలంచలుగా ఎదుగుతూ ఆంధ్ర కళాశాలలను తెలంగాణకు రాకుండా అడ్డుకట్ట వేయడంలో ఎంతో కృషి చేశారని ఆల్ ఫోర్స్ కళాశాలను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా కొడిమ్యాల వాస్తవ్యులు అన్నారు. కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్ పై ఉన్న కాలంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.. కోరుట్ల, మెట్ పల్లి మున్సిపాలిటీలో సుమారు 3,900 ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి పడే విధంగా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కృషి చేయాలని కోరారు ..నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కావున నాయకులు కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు.. అనంతరం వేణు యాదవ్ మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నిక ప్రతిష్టాత్మకమైనదని బిఆర్ఎస్ అభ్యర్థి నిల్పకుండా బిజెపికి సపోర్ట్ చేస్తుందన్నారు.. నరేందర్ రెడ్డి మంచి విద్యావేత్త ఎంతోమందికి విద్యను అందించి వేల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించిన నాయకుడని ఆయన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం,మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత, జిల్లా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి, నాయకులు ఎంబెరి సత్యనారాయణ, చిటిమేల్లి రంజిత్ గుప్తా, వేణుగోపాల్, అనిల్, ప్రభాకర్, ఎంబెరి నాగభూషణం, సంఘ లింగం, చిట్యాల లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు

**జగిత్యాల, తెలంగాణ ముచ్చట్లు :**
ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి భద్రతాపరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో డిఎస్పి లు, సి.ఐ పోలింగ్ రోజు,పోలింగ్ ముగిసిన తరువాత భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. ఎమ్మెల్సీ ఎన్నికల ఎలక్షన్స్ సమయంలో పోలీసు అధికారులు ఎలక్షన్ ముందు, ఎలక్షన్ రోజు, ఎలక్షన్ తర్వాత, తీసుకోవలసిన చర్యల గురించి క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి నిఘా ఉంచాలని అన్నారు. ఎన్నికల సమయంలో పోలీసుల పాత్ర అత్యంత కీలకం అని పోలింగ్ ప్రక్రియ సజావుగా, నిష్పక్షపాతంగా సాగేందుకు వారు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అదికారులను ఎస్పి ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను కాపాడడం, ఎన్నికల నియమావళి పాటించబడేలా చూడడం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడం వంటి బాధ్యతలు పోలీస్ అధికారులపై ఉంటుందని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే శాసన మండలి ఎన్నికల ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందని, ఇతర శాఖలతో సమన్వయంతో చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ కి సంబందించి 71 పోలింగ్ కేంద్రలో 36,423 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకుంటారని పోలింగ్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి పూర్తి అయేంత వరకు పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను పటిష్టమైన ఎస్కార్ట్ తో స్ట్రాంగ్ రూమ్ లకు తరలించవలసి ఉంటుందని అన్నారు. జిల్లా ప్రజలు మరియు ఓటర్లు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ భీమ్ రావు ,డిఎస్పి లు రఘు చందర్, రాములు,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్ సి.ఐ లు రాంనరసింహారెడ్డి, వేణుగోపాల్, కృష్ణారెడ్డి, రవి, నిరంజన్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు కిరణ్ కుమార్ వేణు పాల్గొన్నారు.

# కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త

**జగిత్యాల, తెలంగాణ ముచ్చట్లు :**
కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు.. శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రం లో జిల్లా లోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపిం చిన హరి ఆశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో కౌన్సెలింగ్ నిర్వహిం చారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యంతో వారి తల్లిదండ్రులు తమ కొడుకులకు, కూతుర్లకు అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద తమ స్థానంలో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తే ఆ తల్లిదండ్రులను జీవితాంతం ఆ ఉద్యోగం పొందిన వారు పోషించాల్సి ఉంటుందని,నిరదరిస్తే సంబంధించిన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే వారిని సస్పెండ్ ,ఉద్యోగం నుంచి తొలగించే అధికారం అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ లో ఉందన్నారు. కౌన్సెలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి ఆశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కౌన్సెలింగ్ లో సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం,జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు,పి.హన్మంత్ రెడ్డి,విఠల్ లు పాల్గొన్నారు.

# బతికిన బతుకమ్మ కుంట

మొదటిపేజీ తరువాయి

చెరువులో పూడిక తీయడం స్టార్ట్ చేశారు. బుధవారం జేసీబీలు కేవలం అడుగున్నర తవ్వగా లోపల నుంచి వాటర్ ఉబికి వచ్చాయి. ఈ దృశ్యాన్ని చూస్తున్న స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ.. కుంట అభివృద్ధిలో తమ వంతు సహకారాన్ని అందించడానికి ముందుకు వచ్చారుబడాబాబుల కబ్జాల కు గురై కుంట ఎండిపోయి జీవం పోయిందనుకున్న బతుకమ్మ కుంట బ్రతికే ఉందని తెలిసి స్థానికులు చేరుకుంటున్నారు. ఆ కుంటలో మోకాళ్ల లోతు మట్టి తీయగానే బిరబిర గంగమ్మ బయటకు వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. అయితే ఇటీవల కొందరు ఇది బతుకమ్మకుంట కాదు.. మా స్థలమని నమ్మబలికిన వారు ఇప్పుడేమంటారు అక్కడి స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కాగా హైదరాబాద్‌ను మహా నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చర్యలు చేపడుతుంది. నగరంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చిదిద్దేందుకు చర్యలు చేసేందుకు కృషి చేస్తున్నారు. దాని కోసం జీహెచ్ఎంసీ హెచ్-సిటీ ప్రాజెక్టు పేరులో పై ఓవర్లు, జంక్షన్ల అభివృద్ధి, అండర్‌పాస్‌ల నిర్మాణాలకు రూ.5,942 కోట్ల విలువైన 38 పనులకు ప్రభుత్వం పాలనా పరమైన అనుమతులు ఇచ్చింది. ఇక ఫోర్త్ సిటీ లక్ష్యం, నగరం నలుమూలలా మెట్రో విస్తరణ, అంతర్జాతీయ సంస్థలకు హైదరబాద్ ఫస్ట్ ఛాయిస్‌గా ఎదుగుతుండడంతో కొత్త టెక్నాలజీ రంగాలకు హబ్‌గా హైదరాబాద్‌ను నిలిపేందుకు, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు.రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున ఆధునిక సదుపాయాల వృద్ధికి.. ప్రభుత్వం నడుంబిగించడమే కాకుండా నగరాన్ని సస్టైనబుల్ సిటీగా తీర్చిద్దడమే హైడ్రా లక్ష్యమని ప్రభుత్వం చెబుతుంది. ఇందులో భాగంగా బతుకమ్మ కుంటలో కొన్ని అడుగుల తవ్వకాలకే నీళ్లు ఉబికిరావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. హైడ్రా చర్యల వల్లే బతుకమ్మకుంటకు పునరుజ్జీవం దక్కిందని కాంగ్రెస్ నేతలు కుంట వద్ద సంబరాలు చేసుకుంటున్నారు.ఏర్పాటైన అతి తక్కువ కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు వరకు తన పరిధిని పెంచుకొని చెరువులు, కుంటలు, నాళాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యతలను హైడ్రా చేపట్టింది. కాగా అతి త్వరలోనే హైడ్రా మొదటి పోలీసు స్టేషన్ కూడా ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలో రాబోయే హైడ్రా చర్యలపై ఆసక్తి నెలకొంది.

# హైడ్రాకు మరిన్ని పవర్ పోలీస్ స్టేషన్

మొదటిపేజీ తరువాయి

హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.హైడ్రాకు ఒక పోలీస్ స్టేషనే కాక వెబ్ సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి రానున్నాయి.

హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు.హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ ఆఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు.భాగ్యనగరానికి సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజినల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(ఊఉఅఒ)లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి.

**ఈ విధంగా రీజనల్ కార్యాలయాలు:**

హైదరాబాద్ : బుద్ధభవన్
రాచకొండ– తార్నాక ఓల్డ్ హెచ్ఎండీఏ ఆఫీస్
సైబరాబాద్ , నానాక్ రాం గూడ (హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్)

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 పరీక్ష వాయిదా...?

**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లేఖ రాసిన వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకునే ఛాన్స్. అన్ని వర్గాల నుంచి వస్తున్న మేరకు ఆదివారం జరిగే గ్రూప్2 పరీక్షలను వాయిదా వేసేందుకు ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. కాసేపట్లో దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఆంధ్రప్రదేశ్‌లో గ్రూప్ 2 అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మూడు రోజుల నుంచి వివిధ వర్గాల నుంచి వస్తున్న అభ్యర్థన మేరకు తప్పుల సవరణ, పరీక్ష నిర్వహణపై పునరాలోచించాలని ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. వచ్చే నెలలో కోర్టు విచారణ కూడా ఉన్నందున పరీక్ష వాయిదా వేయాలని సూచించింది. ఆదివారం జరగనున్న గ్రూప్2 ఎగ్జామ్‌పై మూడు రోజులుగా తీవ్ర వివాదానికి కారణమైంది. ఎప్పటి నుంచో వివాదం ఉన్నప్పటికీ పరీక్ష దగ్గర పడటంతో వివాదం ముదిరింది. ఇందులో రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని, పోస్టింగ్ సమయంలో ఇబ్బందులు వస్తాయని అభ్యర్థులు నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని సరి చేసిన తర్వాత పరీక్ష పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఏంటీ సమస్య?**

ఏదైనా ప్రభుత్వ నోటఫికేషన్ విడుదల చేస్తే కచ్చితంగా అందులో వివిధ కమ్యూనిటీలకు పోస్టులు కేటాయించాలి. గత నోటిఫికేషన్లు, భర్తీ అయిన పోస్టులు ఆధారంగా రోస్టర్ విధానంలో ఈపోస్టుల కేటాయింపు ఉంటుంది. దీని ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. అయితే 2023లో వేసిన గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో ఆ విధానంలోనే తప్పులు జరిగాయి. కులాల వారీగా పోస్టుల కేటాయింపు సరిగా జరగలేదని అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానంలో పోస్టులు డివిజన్ సరిగా చేయకుండా నోటిఫికేషన్ ఇవ్వడమేంటని అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇవేమీ పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం గత ఫిబ్రవరిలో ప్రిలిమ్స్ పరీక్ష పూర్తి చేసింది. అందులో దాదాపు 92వేల మందికిపై అభ్యర్థులు మెయిన్స్‌కు సెలెక్ట్ అయ్యారు. కీలకమైన ఆఖరి దశ పరీక్ష కాబట్టి ఈ పరీక్ష అయ్యేలోపు రోస్టర్ విధానంలో ఉన్న తప్పులు సరిచేయాలని అభ్యర్థించారు. అయినా ప్రభుత్వ వారి ఆందోళన పట్టించుకోలేదు. దీంతో కోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ



సాగడం, మరోవైపు ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పరీక్ష వాయిదా పడుతూ వచ్చింది. కోర్టులో దీనిపై విచారణ సాగుతున్న టైంలోనే ఏపీపీఎస్సీ డేట్ ప్రకటించింది. ఫిబ్రవరి 23న మెయిన్స్ పరీక్ష ఉంటుందని వెల్లడించింది. దీంతో అభ్యర్థులు కోర్టులో మరిన్ని పిటిషన్లు వేశారు. విచారణ సాగుతున్న టైంలో పరీక్ష ఎలా పెడతారంటూ వాయిదా వేయాలని అభ్యర్థించారు. దీన్ని విచారణకు స్వీకరించిన ఏపీ హైకోర్టు పరీక్ష వాయిదా వేసేందుకు అంగీకరించలేదు. కోర్టులో ఎదురుదెబ్బ తగలడంతో అభ్యర్థులంతా ప్రత్యక్ష ఆందోళనలకు దిగారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచారు. రోస్టర్ విధానం సరిగా లేకుంటే వెనుకబడిన కులాలు నష్టపోతాయని రిక్వస్ట్ చేశారు. దీంతో ప్రభుత్వం స్పందించి పరీక్ష వాయిదా వేయాలని నిర్ణయించింది. వెంటనే ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. మార్చి 11న కోర్టులో విచారణ ఉన్నందున, రోస్టర్‌లో తప్పులు సరి చేసేందుకు పరీక్ష వాయిదా వేయాలని రిక్వస్ట్ చేసింది.

# కులగణనపై కుట్ర

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. అందుకే బీసీల సర్వేకు వారు సహకరించడం లేదని అన్నారు. కేసీఆర్ నాలుగు కేటగిరీల్లో లెక్కలు తీస్తే తాము ఐదు కేటగిరీల్లో వివరాలు తీసుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# రేవంత్ చేతగాని తనానికి నిదర్శనం

మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టు..

మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు.తన చేతగానితనం తో కేవలం ఒక్క సంవత్సరం లోనే అన్ని రంగాలను రేవంత్ రెడ్డి సావు దెబ్బ కొట్టిండు. ఇది రాష్ట్ర ఆర్థిక లోటు కాదు.. రేవంత్ రెడ్డి వల్ల వచ్చిన తలపోటు. రాష్ట్రంలో కొత్త నిర్మాణాల పైన ఒక్క స్క్వేర్ ఫీట్‌కి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. అధికారం లోకి వచ్చిన తొలి రోజు నుంచి తెలంగాణ దివాలా తీస్తుందని ఒకటే తీరుగా ప్రచారం చేసిండు. ముఖ్యమంత్రి, మంత్రులు తెలంగాణ నాశనమైందని చెప్తూ వస్తున్నారు. తన సొంత రాష్ట్రానికి క్యాన్సర్ వచ్చిందని చెప్పిన దివాళా కోరు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కడే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# రసవత్తరంగా పొట్టేళ్ల పోరు..

మొదటిపేజీ తరువాయి

**విజేతలు వీరే..**

పొట్టేళ్ల పొట్లాటలో మొదటి బహుమతి జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన డల్ల నర్సింహులు (సుల్తాన్) (రూ.50, 016), రెండో బహుమతి హైదరాబాద్‌కు చెందిన రాజవల్లి కిల్లర్ గ్రూప్ (రూ.35,016) మూడో బహుమతి హైదరాబాద్కు చెందిన ఎంజే గ్రూప్ (రూ.20,016) నాల్గో బహుమతి హైదరాబాద్కు చెందిన క్రైమ్మేకర్స్ ప్రూప్ (మచ్చ)- 375) (రూ. 10,016) పొట్టేళ్లు కైవసం చేసుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, భక్తులు పాల్గొన్నారు.

# కుబేర టైటిల్‌పై వివాదం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

టైటిల్ మాది న్యాయం చేయాలని కోరిన త్రిశక్తి ఎంటర్ప్రైజెస్ కుబేర టైటిల్ పై వివాదం నెలకొంది. ఆ టైటిల్ తమదేనంటూ త్రిశక్తి ఎంటర్ప్రైజెస్ ప్రొడ్యూసర్, నరేందర్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో న్యాయవాది రాజేష్, కో ప్రొడ్యూసర్లు రజనీకాంత్, మల్లేష్ లతో కలిసి మాట్లాడారు. అన్ని అనుమతులు పొందిన కుబేర టైటిల్ ను కాపీ చేసి ఇప్పుడు కుబేర టైటిల్ కు ముందు శేఖర్ కమ్ముల అని పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇది తమకు తీవ్రంగా నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తాము ఫిలిం ఛాంబర్ లో ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకపోగా తిరిగి తమనే బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాము చట్ట ప్రకారం కుబేర టైటిల్ విషయంలో కోర్టును ఆశ్రయించామని చెప్పారు.తమ కుబేర టైటిల్ని కాపీ చేసిన ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు స్పందించాలని డిమాండ్ చేశారు మీకు. టైటిల్ ను మార్చాలి, టైటిల్‌ను వాడితే వాటాను చెల్లించాలి, చట్ట ప్రకారం నష్ట పరిహారాన్ని చెల్లించి కుబేర టైటిల్ ఫాంటును వాడుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే న్యాయపోరాటం కొనసాగుతుందని చెప్పారు.

# మిర్చి ట్రేడర్స్‌తో భేటీ..

**విజయవాడ, తెలంగాణ ముచ్చట్లు :**

మిర్చి రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ చేశారు. కాసేపట్లో మిర్చి యార్డ్ అధికారులు, ట్రేడర్లతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు ముఖ్యమంత్రి. కేంద్ర ప్రభుత్వం నుంచి నుంచి అందే సహాయ, ఏపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వివరించనున్నారు. కాగా ఈ ఏడాది 5 లక్షల ఎకరాల్లో 12 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి ఉత్పత్తైంది. అందులో 4లక్షల మెట్రిక్ టన్నుల్ని కొనుగోలు చేశారు. ఇక మిగిలిన 8 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.మరోవైపు ఇప్పటికే కేంద్ర వ్యవసాయ మంత్రి, కార్యదర్శులతో చంద్రబాబు సమావేశం అయ్యారు. చర్చల తర్వాత మార్కెట్ ధర–సాగు ఖర్చుకు మధ్య తేడాను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ స్కీంలో సేకరించే సరుకు గరిష్ఠ పరిమితిని.. 25శాతం నుంచి 75 శాతం పెంచేందుకు ఒకే చెప్పింది. మిర్చిసాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన 10వేల ధర స్థానంలో.. ఏపీ సర్కార్ ఖరారు చేసిన 11వేల 600ని పరిగణనలోకి తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపై కేంద్రం ఫోకస్ చేసింది.ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు చేసిన కీలక ప్రతిపాదనలకు స్పందించింది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ మంత్రి చౌహాన్.. మిర్చి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మిర్చి ధరలు, మిర్చి రైతుల సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ కి విన్నవించారు. మిర్చి ధర పెంపుతో పాటు ఎగుమతుల విషయంలోనూ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దీంతో శుక్రవారం నాడు శివరాజ్ సింగ్ మిర్చిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద మిర్చి రైతులను ఆదుకునే విషయంపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.. కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్. దీంతో పాటు.. కనీస మద్దతు ధరపై కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది.ఏపీలో మిర్చి ధరల పతనంపై మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తమ హయాంలో ఉన్న ధరలు.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలకు తేడా వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మిర్చి రైతులకు తగిన న్యాయం చేయడాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గుంటూరు మిర్చియార్డులో జగన్ రైతులను పరామర్శించిన సంగతి తెలిసిందే. అంతే కాదు.. ఇటు సీఎం చంద్రబాబుకే కాదు అటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాశారు.మిర్చి ధరల విషయమై.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కి విన్నవించడంతో.. చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ దిశగా తక్షణ చర్యలు, పరిష్కార మార్గాలు కనుగొనాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీ నుంచి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. మిర్చికి 11 వేల 600 రూపాయలకు పైగా ధర ఇవ్వాలని కోరినట్టు చెప్పారు రామ్మోహన్ నాయుడు.ధరల పెరుగుదల పైనే కాదు.. మిర్చి ఎగుమతులపైనా చర్చించామన్నారు కేంద్ర మంత్రి



రామ్మోహననాయుడు. ఎగుమతి దారులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తమకు భరోసా ఇచ్చారని అన్నారు రామ్మోహన్.ధరలు, ఎగుమతులే కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద.. కేంద్ర ప్రభుత్వం 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలిగించి. సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని సూచించారు. అంతే కాదు ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయించినట్టు కనిపిస్తోంది కాబట్టి.. వాటిని సరిదిద్దాలని సూచించారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో తగిన ఆలోచన చేయాలని కూడా కోరారు. బాబు చేసిన ఈ ప్రతిపాదనలపై సమీక్ష చేసి.. రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు



## కలెక్టరేట్ సిబ్బంది మిషన్ భగీరథ ట్యాప్‌లను వినియోగించుకోవాలి

**- ప్రతి ఫ్లోర్ కు రెండు మంచి నీటి వాటర్ ట్యాప్ ల ఏర్పాటు**

**- త్రాగునీటికి వాటర్ ట్యాప్ లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

మిషన్ భగీరథ ద్వారా సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన త్రాగునీటి వాటర్ ట్యాప్ లను కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు సిబ్బంది వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో త్రాగునీటి వాటర్ ట్యాప్ లను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఒక యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ బల్క్ నీటి సరఫరాకు అనుసంధానం చేశామని, కలెక్టరేట్ లోని ప్రతి ఫ్లోర్ లో రెండు వాటర్ ట్యాప్‌లను ఏర్పాటు చేశామని అన్నారు. యూవి ప్యూరిఫైర్ ప్లాంట్ ద్వారా మిషన్ భగీరథ బల్క్ నీరు శుద్ధి చేసి ట్యాప్ లో స్వచ్ఛమైన జలం మనకు వస్తుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని అన్ని శాఖలు అధికారులు, సిబ్బంది త్రాగు నీటి ట్యాప్ లను వినియోగించుకోవాలని, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుంచి త్రాగునీరు కొనుక్కోవాల్సిన అవసరం లేదని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, ఏ.ఓ.శ్రీనివాస్, అందరూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదు

**మందమర్రి టౌన్, తెలంగాణ ముచ్చట్లు :**

మందమర్రి స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో పట్టణ అధ్యక్షుడు సకినాలశంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్, గౌరవ అధ్యక్షులు పోల్ శ్రీనివాస్, మందమర్రి పట్టణ యువజన అధ్యక్షుడు మూడారపు శేఖర్ లు మాట్లాడుతూ గత వారం రోజుల క్రిందట బీసీలపై మాల సంఘం నాయకుడు పైడిమల్ల నర్సింగ్ బీసీలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బీసీలకు బహిరంగ క్షమాపణ చెప్పాలి అని వారు కోరారు. రాబోయే రోజుల్లో క్షమాపణ చెప్పనట్లయితే తీవ్ర పరిణామాలు ఉంటాయని వాటికి పూర్తి బాధ్యత పైడిమల్ల నర్సింగ్ వహించాల్సి వస్తుందని అన్నారు. అసలు ఏ పార్టీలో ఉండి ఏం మాట్లాడుతున్నాడో తెలియకుండా ఉంది ఒకవైపు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు కుల ఘననకు అనుకూలంగా మాట్లాడిన ఉయ్ముఖ్యమంత్రిని కాదని బీసీల మధ్య చిచ్చుపెట్టే విధంగా ఇలాంటి వాక్యాలు చేయడం సిగ్గుచేటు అన్నారు అసలు మాల సంఘంలో ఎవరికి ఏం పోస్టు ఉందో కూడా తెలియకుండా ఆ సంఘ సభ్యులకు అర్థం కాకుండా ఉంది అన్నారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలన్నీ కలుపుకొని ముందుకు వెళ్లాల్సిన సమయంలో ఇలాంటి వాక్యాలు చేయడం సరైనది కాదన్నారు బే షరతుగా క్షమాపణ చెప్పి తీరాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, ముడారపు శేఖర్, బేరా వేణుగోపాలరావు, దేవరపల్లి ప్రభాకర్, పోల్ సంపత్, మునిసెట్టి సత్యనారాయణ, మాడగోని శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ తొలగిస్తారా....

**తిరుమల, తెలంగాణ ముచ్చట్లు :**

తిరుమల పవిత్రతకు నిదర్శనం. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువైన పుణ్యక్షేత్రమిది. అంతటి మహిమాన్విత క్షేత్రంలో పని చేసే అవకాశం దక్కడం మహా భాగ్యం. ఇక్కడ పని చేసే ఉద్యోగులు కూడా స్వామి వారి మీద భక్తి భయంతో విధులు నిర్వహిస్తారు. కొందరు దురుసుతనం ప్రవర్తించినా, వారిపై టీటీడీ సీరియస్ యాక్షన్ తీసుకుంటుంది. అందుకే తిరుమలలో ఉద్యోగులు వారి విధులను జాగ్రత్తగా నిర్వర్తించాల్సిన పరిస్థితి. కానీ ఇటీవల టీటీడీ బోర్డు సభ్యులలో ఒకరు చేసిన నిర్వాకంతో, ఒక్కసారిగా ఉద్యోగులు భగ్గుమన్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దుకొనేందుకు ఆ సభ్యుడే నేరుగా వారితో మాట్లాడనున్నట్లు సమాచారం. టీటీడీ పాలకమండలిలో పలువురిని సభ్యులుగా నియమిస్తారు. అలా నియమింపబడ్డ వారే నరేష్ కుమార్. ఇటీవల తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చిన సమయంలో మహాద్వారం గేటు వద్ద నరేష్ కుమార్ ఆగారు. గేటు తీయాలని కోరగా, టీటీడీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మహాద్వారం గేటు తీయడం జరగదని టీటీడీ ఉద్యోగి బాలాజీ తెలిపారు. ఇక అంతే.. శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడే స్థానంలో ఉన్న నరేష్ కుమార్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. థర్డ్ క్లాస్ అంటూ ఉద్యోగి బాలాజీని ఉద్దేశించి సీరియస్ కామెంట్స్ చేశారు. ఇలా పవిత్రమైన పుణ్యక్షేత్రంలో భాధ్యతాయుతమైన బోర్డు సభ్యుడిగా ఉన్న నరేష్ కుమార్ తీరుపై ఉద్యోగులు, భక్తులు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేష్ కుమార్ ప్రవర్తించిన తీరు, సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కర్ణాటకకు చెందిన నరేష్ కుమార్ బీజేపీకి చెందిన నేతగా గుర్తింపు పొంది, బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. సభ్యుడిగా ఉండి కూడా ఇలా నరేష్ కుమార్ ప్రవర్తించిన తీరుకు ఏకంగా బోర్డు సభ్యుడిగా తొలగించాలన్న డిమాండ్ వినిపిస్తోంది.

# అధికారం ఉందని విర్రవీగొద్దు..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**శాయంపేట,తెలంగాణ ముచ్చట్లు :**



అధికారం ఉందని విర్రవీగితే ప్రజలు శాశ్వతం గా తరిమికొడతారని ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. మండల కేంద్రం లోని ఎస్‌వి కే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మండల, గ్రామ, వార్డులలో కమి టీలను పటిష్టంగా ఏర్పాటు చేసి ప్రజా సమ స్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయా లి అన్నారు. రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా అధికారులను అప్ర మత్తం చేసే దిశగా ప్రతి ఒక్కరు పనిచేయా లన్నారు. సమన్వయ కమిటీలు సమర్థవంతంగా పని చేయకపోతే పార్టీ బలహీనపడుతుందని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసేందుకు సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి అభివృద్ధి పదం వైపు నడిపించేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను ప్రతి గ్రామంలో సమావేశపరిచి కోసం కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం 16 వేల కోట్ల రూపాయల మిగులు రాష్ట్రాన్ని ఏడు లక్షల 770 వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని అడిగితే ఆస్తులు సంపాదించి పెట్టామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. దళిత గిరిజ నులకు మూడెకరాల సాగుభూమి ఇంటికో ఉద్యో గం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ భర్తీ చేయ కుండా పదేళ్లు కాలయాపన చేసిందని మండిపడ్డారు. ఐదు లక్షల ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచామని, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 7వేల 600 మందికి ఏడాదిలోనే అందజేశామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నియోజకవర్గంలో 370 మందికి ఉపాధ్యా య పోస్టులు, 49 మందికి ఏఈ డిఈ లను ఉద్యోగాలిచ్చిందన్నారు. అర్హులైన వారందరి కీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి ఇవ్వకున్నా రాష్ట్రాన్ని సంక్షేమ పథకాల వైపు నడిపిస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని కొనియా డారు. బీసీ కుల గణన ఎస్సీ రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చరిత్రలో నిలిచి పోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీ సేందుకు బీఆర్ఎస్ బిజెపి పార్టీలు కుమ్మక్కై విష ప్రచారం చేయడం సిగ్గుచేట న్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటేనని అన్నారు. ప్రజలు కోరుకున్న వారికి పదవులు వస్తాయని నా చుట్టూ తిరిగి నమస్తే పెడితే పదవులు రావని అన్నారు. 2004 సంవత్సరంలో దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ ప్రవేశపెడితే నాటి నుండి మొన్నటిదాకా పదవులు అనుభవించి మండల కేంద్రానికి అంబులెన్స్ తీసుకురాలేని దద్దమ్మలు విమర్శ లు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుగా ఉందన్నారు. అధికారం మత్తులో ఆస్తులను కూడగట్టుకుని ప్రజలను విస్మరిం చి అభివృద్ధి చేశానని చెప్పుకోవడం అవివే కమన్నారు. అభివృద్ధి పనులకు పునాది రాళ్లు వేసి అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు వేసి సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గెలిచే విధంగా కార్యకర్తలు సమన్వయ కమిటీలు సమిష్టిగా పని చేసి గెలిపించాలని కోరారు. అధికారం అడ్డుపె ట్టుకొని విర్రవీగితే ఊరుకునేది లేదని రౌడీయిజం మర్డర్లు నా దృష్టికి వస్తే ఉక్కుపాదం మోపుతా మ. పదవుల కోసం ఆరాటం వద్దని పార్టీ కోసం పని చేస్తే పదవులు ఇంటికి వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన కార్యకర్తలకు ఆపద వస్తే నా దృష్టికి ఎందుకు తీసుకు రావడం లేదని మండల నాయకత్వంపై మండిపడ్డారు. ఏ గ్రామంలోనైనా పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు ఆపద వస్తే నా దృష్టికి తీసుకురావాలని అధికారంలో ఉండి కూడా కార్యకర్తలకు అండగా ఉండకపోతే ప్రజలు తన్ని తరిమి కొడతారని అన్నారు. మండల గ్రామస్థాయి సమన్వయ కమిటీలు సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా అధికారులతో చర్చించి నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ్ నర్సింహారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాదు నాగరాజు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రవీందర్,చల్ల చక్రపాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి





**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు.

జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారుఫిబ్రవరి 27న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని , ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీస్ దర్బార్

**పెద్దపల్లి తెలంగాణముచ్చట్లు :**




సిబ్బంది సమస్యల పరిష్కారానికె పోలీస్ దర్బార్ నిర్వహించి నట్లు సీపీ ఎం శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్టి సిబ్బంది, అధికారులకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో దర్బార్ కార్యక్రమం నిర్వహించగ, ఈ కార్యక్రమానికి సీపీ హాజరై మాట్లాడుతూ.....స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి వుంటుంది. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఒత్తిళ్లను అధిగమిం చవచ్చని వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందని ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్ కి వెళ్ళినప్పుడు ఇబ్బందుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాలన్నారు. సిబ్బంది క్రమ శిక్షణతో, మంచిప్రవర్తనతో విదులు నిర్వర్తించి నప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యస నాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అడి షనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐలు దామోదర్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు,పాల్గోన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డిని భారి మెజారిటీతో గెలిపించండి

**ధర్మారం, తెలంగాణముచ్చట్లు :**

ఎమ్మెల్సీ అభ్యర్థిగా నరేందర్ రెడ్డికి మెదటి ప్రాదాన్యత ఓటు వేసి బారి మెజారిటీతొ గెలిపించాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పట్టభధ్రులను కొరారు. ధర్మారం మండల కేంద్రం లోని వివేకా నంద,సాధన డిగ్రీ కళాశాలను,మణికంఠ పాఠశాలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి లెక్చరర్స్ తొ సమావేశమై కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫో ర్స్ విద్యాసంస్థల అధినేత డా: వి.నరేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యో గులకు అన్ని విధాల అండగా ఉంటుందని, కలశాలకు సంబం ధించి మిగిలిన ఫీజు రీయంబర్సె మ్ంట్ , విద్యార్థులకు స్కాలర్ షిప్ లకు సంబంధించిన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళా మని, పట్టభద్రులు నరేందర్ రెడ్డి సిరియల్ నెంబర్ 2 పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం పట్టణ కేంద్రం లోని పలు పట్టబద్రులైన షాప్ యజ మానులను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈప్రచారంలో మం డల కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిడబ్ల్యూఎంసీ కమిషనర్

**జిడబ్ల్యూఎంసీ, తెలంగాణ ముచ్చట్లు :**

జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే శనివారం బల్దియా పరిధిలోని పలు డివిజన్లలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలి ంచారు. ఈ సందర్భంగా నిర్మించిన కాజీపే టలో సీసీ రోడ్డు డ్రైన్..., రంగంపేటలో సిసి రోడ్డు డ్రైన్..శివనగర్‌లో సిసి రోడ్డు,35వ డివి జన్ ఏసి రెడ్డి నగర్ కాలనీ సీసీ రోడ్డు,ఉర్సు గుట్ట వద్ద వినాయక నిమజ్జన ప్రాంత పరిశీలి ంచారు. కొనసాగుతున్న పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ప్రవీణ్ చంద్ర ఈఈలు శ్రీనివాస్ సంతోష్ బాబు డిఈ రాజ్ కుమార్ ఏఈలు రామ న్న హరికు మార్ రాగి శ్రీకాంత్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు భాస్కర్ రెడ్డి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# గెలిచిన వెంటనే ప్రభుత్వంపై యుద్ధం స్టార్ట్ చేస్తాం

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

నమ్మక ద్రోహానికి పోరాటానికి మధ్య జరుగుతున్న ఎన్నికలివి నాకు మంత్రి పదవి ముఖ్యం కాదు ప్రజలే ముఖ్యం అందు కోసం ఎందాకైనా తెగిస్తా రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం,బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీకు ద్రోహం చేస్తున్న పార్టీ కాంగ్రెస్,ఇప్పుడు బీసీ జపం చేస్తే నమ్మి మోస పోదామా? బీజేపీ అంటేనే బీసీల పార్టీ నేను గెలిస్తే నా వేతనమంతా స్కూల్స్ అభివృద్ధికే ఇచ్చేస్తానని ప్రకటించిన అంజిరెడ్డి,నమ్మక ద్రోహం నయవంచనకు పోరాటాలకు, ధర్మ రక్షణకు మధ్య ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. 6 గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నయవంచన, నమ్మక ద్రోహానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రాడ్యుయేట్, టీచర్లకు పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులు గెలిచిన వారం రోజుల్లోనే దీక్షలు, ఉద్యమాలతో కాంగ్రెస్ సర్కార్ పై యుద్ధం ఆరంభిస్తామని ప్రకటించారు. తనకు కేంద్ర మంత్రి పదవి ముఖ్యాం కానేకాదని, ప్రజలే తనకు ముఖ్యమని చెప్పారు. మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన హైదరాబాద్ లో ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చి బీసీలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ పార్టీ, ఇయాళ బీసీ జపం చేయడం సిగ్గు చేటన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పచ్చీస్ ప్రభారీల సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెంకటరమణారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, గోపి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, వాసాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు: భారతీయ జనతా పార్టీ నాయకత్వం ఏ అభ్యర్థిని నిలబెట్టినా గెలిపించే బాధ్యత మాదేనని నిరూపిస్తూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన కార్యకర్తలకు



అభినందనలు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు రావడం తథ్యం. ప్రజలు బీజేపీకి ఓటేయడానికి సిద్ధంగా ఉన్నారు. టీచర్, గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటింటికీ వెళ్లి ఓట్లు వేసేలా కష్టపడాలి. ఎందుకంటే ఓటు అడిగే అర్హత బీజేపీకి మాత్రమే ఉంది. బీజేపీ గెలుపును కూడా ఎవ్వరూ ఆపలేరు. అన్ని సర్వేల్లోనూ అంజిరెడ్డి ముందస్తులో ఉన్నారు. రెండో స్థానం కోసమే కాంగ్రెస్, ఇండిపెండెంట్ అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇప్పుడు బీసీ జపం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చూస్తే నవ్వొస్తుంది. భారతీయ జనతా పార్టీ అంటేనే బీసీల పార్టీ. ప్రధానమంత్రి బీసీ వ్యక్తి. తెలంగాణలో అధికారం లోకి వస్తే బీసీనే సీఎంను చేస్తామని గత ఎన్నికల్లో అధికారికంగా ప్రకటించినం. కానీ కాంగ్రెస్ లో సీఎం ఎవరు? బీసీ జాబితాలో ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేస్తోందెవరు? బీసీలకు అన్యాయం జరిగితే నోరు మెదపనోరు బీసీ బీసీ అని జపం చేస్తుంటే మోసపోదామా? ఇతరులు ఎవరు గెలిచినా ఎన్నికల తరువాత వాళ్లంతా కాంగ్రెస్ లో చేరతారు. నిఖార్సుగా నిజాయితీగా నిలబడి మీ పక్షాన పోరాడేది బీజేపీ మాత్రమేనని గుర్తుంచుకోవాలి. బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే లేక పోటీ నుండి తప్పుకుంది. కాంగ్రెస్ కూడా అభ్యర్థులు దొరకక బయటి వాళ్లను అరువు తెచ్చుకుంది. మాజీమంత్రి జీవన్ రెడ్డి పోటీ చేయబోనని తప్పుకోవడమే ఆ పార్టీపట్ల వ్యతిరేకతకు నిదర్శనం. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఓటుకు రూ.7 నుండి రూ.10 వేలు పంచుతున్నారు. అయినా బాధపడాల్సిన పనిలేదు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలు పంచినా. 2 లక్షల 25 వేల ఓట్లకు పైగా మెజారిటీతో ప్రజలు నన్ను గెలిపించారు. మేధావులు డబ్బుకు అమ్ముడుపోయే వ్యక్తులు రారు. తగిన గుణపాఠం చెబుతారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించిన వారం రోజుల్లోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల, నిరుద్యోగుల పక్షాన దీక్షలతో ఉద్యమాలు చేసి ప్రభుత్వ మెడలు వంచుతాం ప్రభుత్వంపై యుద్ధం చేస్తాం. ఒక్క ఎల్ఆర్ఎస్ దరఖాస్తుకు రూ.లక్ష నుండి 10 లక్షల దాకా వసూలు చేయబోతున్నరు ప్రజా సమస్యలపై, 6 గ్యారంటీలపై బీజేపీ నిలదీస్తుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎల్ఆర్ఎస్ పేరుతో వేల కోట్ల దోపిడీకి సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 25 లక్షల 53 వేల 786 దరఖాస్తులు వస్తే. ఒక్కో దరఖాస్తుకు తక్కువలో తక్కువ లక్ష రూపాయల నుండి 10 లక్షల రూపాయల దాకా వసూలు చేసి రూ.50 వేల కోట్ల జమ చేయాలని సిద్ధమైనరు. ఖజానాలో పైసల్లేక అప్పుల పుట్టక గతిలేక, ఎల్ఆర్ఎస్ పేరుతో భారీ దోపిడీకి స్కెచ్ వేసింది. ఇంతకుముందు ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చే ఆదాయ మంతా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకే పోయేంది. ఏ వార్డులో ఎల్ఆర్ఎస్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో అందులో 30 శాతం ఆ వార్డు అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. మిగిలిన 70 శాతం కూడా ఆ మున్సిపాలిటీ, కార్పొరేషన్ అభివృద్ధికే ఖర్చు చేసేవాళ్లు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఎత్తేసింది. మొత్తం స్టేట్ ఖజానాకే జమ చేయాలని రూల్ తెచ్చి దోచుకునేందుకు సిద్ధమైంది. ప్రజల జేబులను గుల్ల చేసేందుకు సిద్ధమైంది. గత ఎన్నికల్లో ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేస్తామని ప్రజలకు మాట ఇచ్చారు. ఒక్క పైసా కూడా కట్టొద్దని ఊరూరా తిరిగి ప్రచారం చేశారు. మాటకు కట్టుబడాల్సిందే. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే. నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షాన నిలదీస్తుందెవరు? మీ కోసం జైలుకు పోయిందెవరు? మీ కోసం లాఠీ దెబ్బలు తిన్నదెవరు? మీ కోసం రక్తం చిందించిందెవరు? పీఆర్సీ కోసం, డీఏల కోసం, బదిలీలు, ప్రమోషన్లు, గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన కొట్లాడి కాళ్లు చేతులు విరగ్గొందెవరు బీజేపీ కార్యకర్తలు కాకుండా ఇంకెవరైనా మీ పక్షాన పోరాటాలు చేశారా? నన్ను జైలుకు పంపేందుకు హింద్ పేపర్ లీక్ చేశారని అపవాదు వేసిన సంఘటనను మర్చిపోయారా? కేంద్ర మంత్రిగా ఉంటూ గ్రూప్ 1 అభ్యర్థుల పక్షాన పోరాడిన ఎందుకంటే నాకు మంత్రి పదవి ముఖ్యం కానేకాదు. నాకు ప్రజలే ముఖ్యం వాళ్ల సమస్యల పరిష్కారమే ముఖ్యం. అందుకోసం ఎందాకైనా తెగిస్తా. రోడ్డెక్కి కొట్లాడేందుకు సిద్ధం ఎమ్మెల్సీ ఎన్నికలు ఇజ్జత్ కా సవాల్ భారీ మెజారిటీతో గెలిచి తీరాలి అందుకోసం కార్యకర్తలంతా సోషల్ మీడియాను విస్తృతంగా వాడుకోవాలని కోరుతున్నా.

### ప్రజా ఉపయోగ పనులపై అధికారులు

# దృష్టి సారించాలి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**

అధికారులు ప్రజా ఉపయోగపరమైన పనులపై దృష్టి సారించి పనుల్లో వేగవంతం పెంచాలని, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని, వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి కష్టపడే తత్వం గల వ్యక్తి ఉన్నాడని ఆయన ప్రతిపాదించిన ప్రతి పనిని తాము ఆమోదించి మంజూరు చేసే విధంగా కృషి చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రా నిర్మాణానికి, వ్యవసాయ శాఖ మంత్రితోపాటు టూరిజం శాఖ మాత్యులుజూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి గతో కలిసి శాసనసభ్యులు మేఘారెడ్డి భూమి పూజ చేశారు. తరువాత వెల్టూరు గ్రామ చేనేత కాలనీలోని ఉన్ని పారిశ్రామిక సంఘం ను వారు సందర్శించి చేనేత కార్మికులతో మాట్లాడారు, ఇక్కడ కార్మికులు తయారుచేసిన రగ్గులకు ఫినిషింగ్ కోసం హర్యానా వెళ్ళవలసి వస్తుందని ఆ ఫినిషింగ్ యూనిట్ను తమకు మంజూరు చేయవలసిందిగా శాసనసభ్యులు మేఘారెడ్డి మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు ఆయన సానుకులంగా స్పందించారు. ఉన్ని చేనేత పరిశ్రమలో పనిచేసే కార్మికులకు పనికి తగ్గ వేతనం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభిని మంత్రి ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి బుగ్రవాగు స్టేజి నుంచి మోజర్ల గ్రామానికి వెళ్లే రహదారిలో నిర్మించే బ్రిడ్జిల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. పెద్దమందడి మండలంలో నిర్మించే 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోడౌన్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపనలు చేశారు.



## యూరియా కొరతతో రైతుల ఆందోళన

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

అరకొర స్టాక్తో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల వద్ద రైతులు క్యూ కడుతున్నారు. రైతులు. చిగురుమామిడి మండలం ఇందుర్తిలో యూరియా కోసం చెప్పులు క్యూలో పెట్టారు. రైతుకు రెండు మూడు బ్యాగుల కంటే ఎక్కువ ఇవ్వని పరిస్థితి నెలకొంది. జిల్లాలో 42 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని అధికారులు ఇండెంట్ పెట్టారు. జిల్లాకు వచ్చిన స్టాక్ 37 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే. రైతులు సాగుచేసిన పంటలకు ప్రస్తుతం మరో 10 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. సరిపడ యూరియా నిల్వలు లేకపోవడంతో ఎక్కువ రేటుకు ప్రైవేట్ ట్రేడర్స్ విక్రయిస్తున్నారు. సహకార సంఘాల్లో 270 రూపాయలకు లభిస్తున్న యూరియా, ప్రైవేట్ ట్రేడర్స్ 330 నుంచి 350 రూపాయలకు విక్రయిస్తున్నారు. ఎక్కువ రేటు పెట్టి కొందామన్నా దొరకని పరిస్థితులో అన్నదాతలు ఆందోళనకు దిగారు.

## యాదాద్రిలో కొనసాగుతున్న మహా కుంభాభిషేకం

**యాదాద్రి, తెలంగాణ ముచ్చట్లు :**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి స్వర్ణ విమాన రాజగోపురం మహా కుంభాభిషేకం మూడో రోజు పూజలు నిర్వహించడం జరిగింది యాగశాలలో స్వామివారి అమ్మవారి ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి యజ్ఞాతి హోమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రుత్వికులను ఆహ్వానించడం జరిగింది. 23వ తేదీన ఉదయం 10:30 నుండి మహా కుంభాభిషేకం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.

# మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

**బీజింగ్, తెలంగాణ ముచ్చట్లు :**

చైనా రూపొందించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (ఖఒం) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్లో లు, రోబోటిక్ డాగ్లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు.రోబోటిక్ డాగ్లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగు పరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్ అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయా లను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారంకే "పోలీస్ దర్బార్"

**గోదావరిఖని, తెలంగాణ ముచ్చట్లు**

రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూ ఆర్టీ సిబ్బంది, అధికారులకు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలిస్ శ్రీనివాస్ ఐపిఎస్., ఆదేశాల మేరకు శనివారం నాడు కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్లో "దర్బార్" కార్య క్రమంని ర్వహించారు. ఈ కార్య క్రమంకు సీపీ హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్టీ సిబ్బం దితో మాట్లాడి సమస్య లను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకు న్నారు. సిబ్బంది అడిగిన వినతిలను, సమస్యల ను వెంటనె పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడు తూ.....స్పెషల్ పార్టీ, క్యూ ఆర్టి పోలీస్ విధి నిర్వహ ణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుం టుంది క్రమ శిక్షణ, ప్రణాళిక బద్దంగా విధులు నిర్వహించ డంతో ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగ మించవచ్చని కాని వ్యక్తిగత కారణాలతో ఎదుర య్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సంద ర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరో గ్య సమస్యలు ఎదుర్కో నాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకో లేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబ రోడ్డున పడు తుందని ముఖ్యంగా క్షణికా వేశంలో తప్పుడు నిర్ణయాలు తీసు కునే ముందు మీ కుటుం బ గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమ శిక్షణతో డ్యూటీలను నిర్వర్తిం చాలని రామగుండం కమిషనరే ట్కి, తెలంగాణ పోలిస్ మంచిపే రు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్కి వెళ్ళినప్పుడు ఇబ్బం దుల ఉంటె సంబందిత అదికారులకు తెలియచేయాల న్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విదులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసి న విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి నట్లైతే, పోలీ స్శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు.అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ, ఆర్ఐలు పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in